
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 92 ISSUE NO : 92 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, సెప్టెంబర్, 26, 2025 Friday, September, 26, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /- |
|---|---|---|---|---|---|



## ఐక్యరాజ్యసమితిలో

# నాపై కుట్ర..

## సీక్రెట్ సర్వీస్‌తో దర్యాప్తు జరిపిస్తా

- ఎస్కలేటర్, టెలిప్రాంప్టర్, సౌండ్ సిస్టమ్ మొరాయించాయని ఆరోపణ
- ఈ ఘటనలను "ట్రిపుల్ సాబోటేజ్"గా అభివర్ణించిన ట్రంప్
- దీనిపై సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు జరుపుతుందని వెల్లడి
- ట్రంప్ ఆరోపణలపై వివరణ ఇచ్చిన ఐరాస అధికారులు
- ప్రమాదవశాత్తూ ఎస్కలేటర్ ఆగిందన్న ఐరాస ప్రతినిధి

వాషింగ్టన్: ఐక్యరాజ్యసమితి (ఐరాస)లో తన పర్యటన సందర్భంగా మూడు అనుమానాస్పద ఘటనలు చోటుచేసుకున్నాయని, ఇదంతా తనపై ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్రేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. మంగళవారం జరిగిన ఈ ఘటనలను ఆయన "ట్రిపుల్ సాబోటేజ్"గా అభివర్ణించారు. దీనిపై సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు జరుపుతుందని బుధవారం తన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఐరాస సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ట్రంప్, ప్రసంగం అనంతరం వరుసగా మూడు సమస్యలను ఎదుర్కొన్నారు.



## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం

# చేస్తాం

### ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, : ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించా రు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహి స్తున్న అంతర్జా తీయ వాణిజ్య ప్రదర్శన సందర్భం గా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మని ర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధార పడటాన్ని తగ్గించాలని కోరుకుం టున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధిం చాలని, విదేశీ మూలాలపై ఆధార పడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బల మైన రక్షణ మౌలిక సదుపాయాల ను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉ ఒడాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది'..



## నా బొందిలో ప్రాణమున్నంత వరకు

# అభివృద్ధి చేస్తా

### ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్

చెన్నై, : తన బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభి వృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి దివంగత నేత కరుణానిధిని ఆదర్శంగా తీసుకుని శ్రమించడమే కాకుండా, అందరికీ అన్ని సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తాన న్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గం కొళత్తూరులో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.



## వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

## ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

### మహేశ్‌కుమార్‌గౌడ్

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

న్యూఢిల్లీ, : బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ ,..



## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై

# ఈసీ కీలక నిర్ణయం..!

ఎన్నికల ప్రక్రియలో మరింత పారదర్శకతను పెంపొందించడానికి కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తూ గురువారం కీలక ప్రకటన చేసింది. ఇకపై పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాతనే ఈవీఎంల చివరి రెండవ రౌండ్ ను లెక్కించాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం కౌంటింగ్ రోజున ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మొదలవుతుండగా ఈవీఎం లెక్కింపు 8:30 గంటలకు ప్రారంభమవుతున్నది. అయితే ఇటీవల వికలాంగులు, 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్ద ఓటు వేయడానికి ఈసీ అనుమతి ఇచ్చింది. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలో కొన్ని స్థానాల్లో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుకంటే ముందే ఈవీఎంల లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టును టాలీవుడ్ ప్రముఖ నటుడు, హీరో అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా.. తన ఫోటోతోపాటు తన పేరును వాడుకోకుండ నిషేధం విధించాలంటూ ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కారియా విచారించారు. పర్సనాల్టీ రైట్స్ కోసం గతంలో బాలీవుడ్ హీరోహీరోయిన్లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్ తదితరులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీనటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.




## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు..

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం
- కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్
- ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు

**హైదరాబాద్, తెలంగాణ దిశ:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వా నికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.



## కవితకు స్థానిక సంస్థలకు

# లింక్


**నిజామాబాద్, తెలంగాణ దిశ :** ఎమ్మెల్యేగాని, ఎంపీగాని, ఎమ్మెల్సీ గాని రాజీనామా చేస్తే వేరే కారణా లు ఏమీ లేకపోతే వెంటనే స్పీకర్, చైర్మన్ ఆమోదిస్తారు.

ఆరు నెలల్లో గా ఎన్నిక నిర్వహిస్తారు. కాని కేసీ ఆర్ కూతురు కవితది స్పెషల్ కేసు. ఆమె ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి చాలా కాలమైనా దాన్ని ఇప్ప టికీ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆమోదించలేదు. నిన్న మీడియాకు కూడా తన రాజీనామా ఇంకా ఆమోదించలేదని చెప్పింది. తన రాజీనామా ఆమోదిం చాలని చైర్మన్‌ను మళ్లీ కలుస్తానంది. పార్టీలో ఏర్పడిన విభేదాల కారణంగా కవిత ఈ నెల 3వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మె ల్సీ పదవికి రాజీనామా చేసింది. ఆ వెంటనే చైర్మన్ ఫార్మాట్ లో రాజీ నామా లేఖను తన అనుచరులతో చైర్మన్ కార్యాలయానికి అందజేసింది. తరువాత కవిత స్వయంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫోన్ చేసి, తన రాజీనామాను ఆమోదిం చాలని కోరింది. దీనిపై స్పందిం చిన గుత్తా తాను ప్రస్తుతం అం దుబాటులో లేనని తర్వాత నిర్ణ యం తీసుకుంటానని చెప్పాడు. కాని ఇప్పటికీ రాజీనామా ఆమోదం పొందలేదుకవిత రాజీనామాను చైర్మన్ ఎందుకు ఆమోదించలేదన్న విషయం చర్చనీయాంశమైంది.

# బరితెగించి ప్రభుత్వ భూమిలో ప్రవేటు వెంచర్ రోడ్డు ఎలా సాధ్యం?.. ఆకుల సతీష్







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రైవేట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన జేఎన్ఎస్, రుద్ర నిర్మాణ సంస్థ పై క్రిమినల్ కేసు నమోదు చేసి రోడ్డును తొలగించాలని కోరుతూ ఆకుల సతీష్ గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, దుండిగల్ డిప్యూటీ తహసిల్దార్ లకు ఫిర్యాదు చేశారు. దుండిగల్ మండలం భౌరంపేట గ్రామంలో ప్రైవేట్ వెంచర్ రుద్ర, జేఎన్ఎస్ ఇన్ ఫ్రా కు చెందిన సర్వే నెంబర్లు 146, 147 లలో నిర్మాణాల కోసం ప్రభుత్వ భూమి 166/1,166/3 నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 40 ఫీట్ల రోడ్డును నిర్మించారని వివరించారు. గత రెండు నెలలుగా ఒక కాంగ్రెస్ నాయకుడి సహకారంతో బరితెగించి రోడ్డు వేస్తున్న కమిషనర్ నుంచి కలెక్టర్ దాకా ఫిర్యాదు చేసినా అధికారులు విచారణ కమిటీ అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. దీంతో దాదాపు 26 ఎకరాలు, రెండు వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కోల్పోతున్నామని అన్నారు. ప్రవేట్ వెంచర్ (రుద్ర, జేఎన్ఎస్ ఇన్ ఫ్రా) హెచ్ఎండిఏ అనుమతుల కోసం 40 ఫీట్ల రోడ్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుందన్నారు. గత రెండు నెలలుగా జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు మున్సిపల్ రెవెన్యూ కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల దర్జాగా ప్రభుత్వ భూమి(లావణ్య పట్టా) కబ్జా చేసుకుని జరుగుతున్న రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం చూస్తే ప్రభుత్వ భూముల పరిరక్షణ కన్నా ప్రైవేటు వెంచర్ అనుమతుల కోసం సహకరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ విధంగా ప్రవేటు వెంచర్ కోసం ప్రభుత్వ భూమిలో నుంచి 40 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి అనుమతులు లేకుండా జరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుడే కాకుండా మున్సిపల్, రెవెన్యూ, కలెక్టర్ వరకు సహకరించడం చూస్తేనే ప్రభుత్వ భూముల పరిరక్షణ పట్ల అధికారుల చిత్తశుద్ధి లేనట్టుగా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వ భూమిలో నుంచి అనుమతులు లేకుండా ప్రైవేట్ వెంచర్ కోసం 40 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణం తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా రోడ్డు వేసిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ భూమిని కాపాడకుండా సహకరించిన దుండిగల్ మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమి కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి తదితరులు

# సంతోష్ నగర్ లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



నాగారం మున్సిపల్ పరిధి 14వ వార్డు సంతోష్ నగర్ కాలనీ మెయిన్ రోడ్ నుంచి కాలనీకి వెళ్లే ప్రధాన దారి సిసి రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత పరమాణులతో చేపట్టాలని సూచించారు.దశల వారిగా అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు చేపడ తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు గణపురం కొండల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, కేశవ రెడ్డి, లింగంచారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

(నాగారం,తెలంగాణ దిశ)

# రెండు ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకున్న మహావీర్ బ్యాంక్




**హైదరాబాద్, సెప్టెంబర్, (తెలంగాణ దిశ)** :మహ వీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రెండు ప్రతిష్టాత్మక అవార్డులను సాధించింది. దేశంలో సహకార బ్యాంకింగ్ రంగంలో ధ్రువ తారగా అవతరించింది. 19 వ ఫెడరేషన్ ఆఫ్ కో ఆపరేటివ్ బ్యాంక్స్ అవార్డులు (ఎఫ్‌సిబిఎ) 2025 లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకుంది. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 1,500 మందికి పైగా పాల్గొనే బ్యాంకులతో మహావీర్ పోటీ పడిందన్నారు. ఉత్తమ సేకరణల పరివర్తన, ఉత్తమ ఆడిట్ పరివర్తన లలో లభించిన ఈ అవార్డులు మహ వీర్ బ్యాంక్ ప్రతిష్టను మరింతగా పెంచాయన్నారు. దీంతో హైదరాబాద్ నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సహకార బ్యాంకుగా మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నిలిచిందన్నారు. ఇది అసాధారణమైన వ్యాపారాభివృద్ధి, బలమైన పాలన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణకు పేరుగాంచిందన్నారు. ఉత్తమ సేకరణల పరివర్తన కోసం గుర్తింపు సమర్థవంతమైన రికవరీ విధానాల ద్వారా ఆస్తి నాణ్యతను నిర్వహించడంలో బ్యాంక్ విజయాన్ని ప్రతిభంబిస్తుందన్నారు. ఉత్తమ ఆడిట్ ట్రాన్స్ ఫార్మేషన్ అవార్డు పారదర్శకత ప్రపంచ స్థాయి అంతర్గత నియంత్రణలపై దాని ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ మైలురాయి మహవీర్ బ్యాంక్ యొక్క శ్రేష్ఠత, ఆవిష్కరణ, కస్టమర్ ట్రస్ట్ పట్ల అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమన్నారు. సీనియర్ వైస్ చైర్మన్ హరినారాయణ మాట్లాడుతూ మహావీర్ బ్యాంక్ బృందం అంకితభావమైన పనితీరును ప్రశంసించారు. కస్టమర్-మొదటి ఆవిష్కరణ, నమ్మకం-ఆధారిత వృద్ధితో తెలంగాణ అంతటా తన ఉనికిని విస్తరించడానికి బ్యాంక్ దృష్టిని కేంద్రీకరించిందన్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ విజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ 1,500 బ్యాంకులలో రెండు జాతీయ అవార్డులను గెలుచుకోవడం కేవలం గుర్తింపు మాత్రమే కాదని, పాలన, వృద్ధిలో పనితీరుకు నిదర్శనం అన్నారు. వైస్ చైర్మన్ మహీ్వాయర్ కొఠారి మాట్లాడుతూ బోర్డు, సిబ్బంది పని తీరును ప్రశంసించారు. ఈ అవార్డును బ్యాంకు ఉద్యోగుల విశ్వాసనీయతను, పోటీ ప్రపంచంలో పెరుగుతున్న ప్రగతిశీల ఆర్థిక సంస్థగా బ్యాంక్ ఉన్నతిని చాటుతాయని అన్నారు. బ్యాంకు విజయాల పరంపర మరింత వేగాన్ని పెంచుకొని ప్రగతిశీల సహకార బ్యాంకింగ్ రంగానికి మహావీర్ బ్యాంక్ చిహ్నంగా నిలుస్తుందన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

## - ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు అత్యధిక నిధులను వెచ్చించి మున్సిపల్ కార్పొరేషన్ లో సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. గురువారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. మంజీరా నీటి నిర్వహణ, బిల్లులు, వీధి దీపాల నిర్వహణ, రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి కాలువలు, బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు తోపాటు ఇతర అభివృద్ధి పనుల విషయమై కార్పొరేషన్ అధికారులతో చర్చించారు. స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, చెరువులను, స్థానిక పార్కులను సుందరీకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది



చెరువులకు 22 కోట్లు, ఐదు పార్కుల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమల నివారణకు ప్రణాళిక బద్ధంగా పాగింగ్ చే పట్టాలని ఆయన అధికారుల సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్, మున్సిపల్ కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో దుండిగల్ లో స్వచ్ఛతా హి సేవ





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25,(తెలంగాణ దిశ)** :బిజెపి ఆధ్వర్యంలో దుండిగల్ లో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 25 సెప్టెంబర్ దీన్ దయాల్ జయంతి పురస్కరించుకొని 17 సెప్టెంబర్ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర పార్టీ కమిటీ సూచనల మేరకు మల్లంపేట్ మాల పోచమ్మ ఆలయ ప్రాంగణం, శంభీపూర్ మల్లన్న గుడి ప్రాంగణం, దుండిగల్ తండా 2 ప్రభుత్వ పాఠశాల ఆవరణలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర్, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల కన్వీనర్ డి. ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ మాలోత్ వెంకటేష్ నాయక్, ఎస్ టి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి శ్యామ్ రావ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి డి. సీతారాంరెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్, శ్రీను నాయక్, యువ నాయకులు అతీష్ బాబు, క్యాసారం రాజు,శ్రీనివాస్ యాదవ్, గణేష్, రాజ్ కుమార్ నాయక్,భాస్కర్ నాయక్ తదితర పాల్గొన్నారు.

# "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" కార్యక్రమం

## - నాగారం మున్సిపాలిటీలో శుభ్రత దినోత్సవం







**నాగారం, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" శుభ్రత కార్యక్రమంలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గురువారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉద్యోగులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సామూహిక శ్రమదానంతో కాలనీ పరిసరాలను పరిశుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనదన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, ఎ. బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో తుల్జా శ్రీ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ అఖిల్, చంటి ఆధ్వర్యంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియమ నిష్టలతో, యువకులు అమ్మవారి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సీసీఎస్ కాలనీల అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ



ప్రధాన కార్యదర్శి జె. సుధాకర్, కాలనీ సభ్యులు కిరణ్, మాదేశ్, తుల్జా శ్రీ యూత్ అసోసియేషన్ సభ్యులు అభి, అమూల్య, ఆశిష్, శివ, కుమార్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



**కాప్రా, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ) :**
కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యాలయ మహిళా సిబ్బంది, మహిళా సమాఖ్యల మహిళలు, శానిటేషన్ విభాగాల మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో కార్యాలయం ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. శోభాయ మానంగా ఆడుతూ పాడుతూ వీనుల విందుగా బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. విజేతలైన మహిళలను ఘనంగా సన్మానించారు. అందంగా బతుకమ్మను అలంకరించిన దాదాపు 30 బతుకమ్మలకు పోటీలు నిర్వహించారు. ఇందులో కాప్రా సర్కిల్ ఆపరేటర్స్ విభాగం శ్రీలత టీం ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. కాటమయ్య సమాఖ్య గ్రూప్ ద్వితీయ బహుమతిని, సాయిరాం గ్రూప్ వారు తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. కుషాయిగూడ శానిటేషన్ విభాగానికి చెందిన కె. లక్ష్మీ, వరలక్ష్మి టీం బహుమతులు గెలుపొందారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్, సర్కిల్ ప్రాజెక్ట్ అధికారి దామోదర్ రెడ్డి, సహాయ వైద్య ఆరోగ్య అధికారి మధుసూదన్, ఏఎంసీ ఆనంద్ ఏఈ ఎంటమాలజీ రమేష్ శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్, మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నీరజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అనర్ధదాయకం!

సామాన్యులకు ఎంతోకొంత ఊరటగానున్న ఆరోగ్యశ్రీ పథక సేవలను, రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం అనర్ధదాయకం. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను కలిపి హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్సల్ హెల్త్ పాలసీని రూపొందించాలని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది జనాన్ని వైద్య ఆరోగ్య సేవలకు దూరం చేయడమే అవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలకు బీమా కంపెనీ ద్వారా కుటుంబానికి ఏడాదికి రూ. 2.5 లక్షల వరకు, ఆపైన ఖర్చయితే ట్రస్టు ద్వారా రూ. 25 లక్షల వరకు కవరేజ్ ఉంటుందన్నది ప్రచారానికి బాగానేవుంటుంది. దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న కుటుంబాలకు ఏడాదికి రూ. 2 నుంచి 5లక్షల వరకు బీమా కవరేజ్‌ను అందిస్తామనీ ఇదంతా కలిపి యూనివర్సల్ హెల్త్ కవరేజి అని సర్కారు నమ్మబలుకుతోంది. రాష్ట్ర విభజన అనంతరం 2015–16ల్లో ఎపిఎల్ కుటుంబాలకూ హెల్త్ కవరేజి అని ప్రచారం చేసి ప్రీమియంలు కట్టించుకున్నారేకానీ ప్రజలకు లబ్ధి చేకూరిన దాఖలాల్లేవు. తాజా పథకం ద్వారా 3257 రకాల వైద్య సేవలు అందజేస్తారని, ప్రతి రోగికి ఒక క్యూఆర్ కోడ్ ఇచ్చి అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్న అమాత్యుల మాట నీటిమీద రాతగానే మిగిలిపోవచ్చు. రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలలను పిపిపి పేరిట ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించగా తొలి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల కళాశాలలో అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వైద్య కళాశాలలు నైపుణ్యానికి, నాణ్యతకు, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తాయి. ప్రైవేటు యాజమాన్యాలు మెరిట్ పక్కనబెట్టి సంపన్నులకే సీట్లు ఇస్తాయి కనుక పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్యవిద్యకు దూరం అవుతారు. వ్యాపార దక్పథం ముందుకు వచ్చి పేదలకు వైద్యం అందుబాటులో లేకుండా పోతుంది. వైద్య ఆరోగ్య రంగం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండడం సరైనదని అనేక దేశాల్లో నిరూపితమైంది. యుకె, నెదర్‌ల్యాండ్స్ ఇంకొన్ని స్కాండినేవియన్ దేశాల్లో ఆదర్శవంతమైన ఆరోగ్య వ్యవస్థ నడుస్తోంది. ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే! ప్రభుత్వ వైద్యం బలపడి ఉచితంగా అందిస్తేనే అది సాధ్యమవుతుంది. ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీలు వ్యాపారం చేస్తాయే కానీ సేవ చేయవు. అనర్ధదాయకమైన ఈ నిర్ణయాలను ఉపసంహరించుకొని ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ఆరోగ్య సేవలను కొనసాగించాలి. సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షలకు అమ్ముకునే జిఓ 107, 108ని రద్దు చేయాలి. ఇదిలావుండగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని, సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉల్లంఘించి ప్రైవేటు పంప్డ్ స్టోరేజి హైడ్రో ప్రాజెక్టుకు అనుమతులిచ్చిన ప్రభుత్వం గురువారంనాటి క్యాబినెట్ సమావేశంలో వాటి సామర్థ్యం పెంచడం, నీటి కేటాయింపులను కూడా చేయడం దారుణం. జలవనరుల శాఖ మార్గదర్శకాలు, లభ్యతకు అనుగుణంగా కేటాయింపులకు ఆమోదం తెలిపామని చెబుతున్నా ఆచరణలో నదుల్లోని నీటిని విద్యుత్ ప్రాజెక్టులే పొందుతాయి కనుక దిగువనున్న ఆయకట్టు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కడప జిల్లా కొండాపురం మండలంలో చింత గ్రీన్ ఎనర్జీ కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు ఏకంగా గండికోట రిజర్వాయర్‌ను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించడానికి ఆమోదం తెలపడం ప్రమాదకరం. గత వైసిపి ప్రభుత్వ పెద్దలు లంచాలు బొక్కి ఒప్పందాలు చేశారని అమెరికాలో కేసులు వచ్చిన సెకి చేసిన సత్యసాయి జిల్లా ముత్తుకుంట గ్రామంలో రూ. 800 కోట్ల ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపడం ద్వారా ఇప్పుడు కూడా గత పాలకుల విధానాలే కొనసాగుతున్నాయని చెప్పడమే అవుతుంది. సామాన్యులకు అందే వైద్య ఆరోగ్య సేవలను వారికి దూరం చేసి అదాని అంబానీ వంటి కార్పొరేట్లకు కాసులు కురిపించే విధానాలను ప్రభుత్వం విడనాడాలి. అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే రాష్ట్ర ప్రజలకు హాని జరగడమేగాక ప్రభుత్వానికి కూడా రాజకీయంగా చేటు కలగవచ్చు

# జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణపై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసుల వివరంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకున్నారు. ఈ విషయంలో అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, ఎస్ డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్ హెచ్ఎపిడి శ్రీనివాసరావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### - కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విద్యాశాఖ డిఆర్ డిఓ, సిపిఓ, మెప్మా, డిటిడిఓ, బిసి, ఎస్ సి, మైనారిటి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారిని ఐ. విజయ కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం బతుకమ్మ ఆడారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమే కాక, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్త్రీ శక్తిని, పోషణను, గౌరవాన్ని కీర్తించే వేడుక ఇదని వారన్నారు తెలిపారు. గౌరమ్మను పూజిస్తూ కుటుంబ సభ్యులందరికీ క్షేమం కలగాలని, ఆపదలు దరి చేరకూడదని మహిళలు



కోరుకుంటారని గుర్తు చేశారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ సాంబశివరావు, సిపిఓ శేఖర్, జిల్లా బిసి వెల్ఫేర్ ఝాన్సీరాణి, ఎస్ సి వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, మైనారిటి అధికారి కాంతమ్మ, ఉపాధి కల్పనాధికారి రాధిక, నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని డివిజన్ ఏఈ రామకృష్ణ తెలిపారు. గురువారం విద్యుత్ లైన్ మెన్ పూర్ణచందర్ రెడ్డి తో కలిసి కాలనీలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు ఆలూరయ్య తదితరులు జై జవాన్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరారు. దీంతో స్పందించిన



అధికారులు కాలనీలో పర్యటించారు.
కాలనీలో సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్ల స్థానంలో త్రీ ఫేస్ కనెక్షన్లు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు కాలనీ సంక్షేమ సంఘం నాయకుడు ఎస్ఎం సాహెబ్ తెలిపారు. అదేవిధంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎస్ కె. సలీం జిఎస్ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ):** సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా బిజెపి నిజాంపేట శాఖా ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలునాటారు.
ఈ కార్యక్రమంలో సేవా పక్షం కుత్బుల్లాపూర్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, సెక్రెటరీ కౌశిక్ నాయుడు, బాబు చౌదరి, బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు జోసఫ్, సీనియర్ నాయకులు జగదీష్, 26వ డివిజన్ నాయకురాలు గాజుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లిలో సీసీ రోడ్డు శంకుస్థాపన


### - కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ)** :కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 120 గజాల కాలనీ దూలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూ విషయాన్ని హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక నిధుల ద్వారా రోడ్డు నిర్మాణం కోసం రూ. 12 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. గురువారం రోడ్డు పనుల శంకుస్థాపన అనంతరం కాలనీ వాసులు హనుమంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి



ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, పాక్స్ చైర్మన్ గారిశే రాజు, పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర, ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి కళాశాల విద్యార్థినులకు హిటాచీ ఎనర్జీ స్కాలర్ షిప్స్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ) :నిజాంపేట్ లోని బాచుపల్లి బివిఆర్ఐటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం హిటాచీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పరిశ్రమ వారు అత్యంత ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్ తో పాటు లాప్ టాప్ లను అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ. 20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా హిటాచీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అఖిల్ రెహమాన్ విద్యార్థినులకు నగదు, లాప్ టాప్ లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల భాగస్వామ్యంతోనే ఇంధన రంగ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థినీలు తమ ప్రతిభ చాటేందుకు హిటాచీ ఎనర్జీ సంస్థ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎన్ సునీత, శిక్షణ ఫౌండేషన్ సీనియర్ డైరెక్టర్ రమా నందనవనం, విభాగాధిపతి డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, అసోసియేట్ ప్రొఫెసర్ గురుస్వామి, కాశీనాథ్ నలుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత

### దుర్గామాతకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు




**కుషాయిగూడ, సెప్టెంబర్ 25,(తెలంగాణ దిశ)**:అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. గురువారంచర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ ఫేస్ వన్ లో మహాగౌరీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని అమ్మవారిని దర్శించుకన్నారు.
ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియమ నిష్టలతో యువకులు అమ్మవారి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందనన్నారు.
ఆధ్యాత్మికతతో క్రమశిక్షణతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, రామ్మూర్తి, చారి, పరశురాం, రమేష్, రాందాస్, సంతోష్, సాయి, రేవంత్, మాదేశ్, శీను, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ ఏరియాలో ఓయో పేరుతో "అసాంఘిక కార్యకలాపాల"ను నిలిపి వేయాలి




**ఘట్కేసర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ) :** ఘట్కేసర్ మండలం లోని పోచారం మున్సిపాలిటీ పరిధిలో అన్నోజిగూడ సంస్కృతి టౌన్ షిప్ ఏరియాలో గేటెడ్ కమ్యూనిటీ కాలనీలోని రెసిడెన్షియల్ ఏరియాలో ఓయో పేరుతో "అసాంఘిక కార్యకలాపాల"ను నిలిపి వేయాలని కాలనీ వాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారి, పోలీసు, మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కూకట్ పల్లికి చెందిన అవ్వారి అరుణ (బ్యాంకు ఉద్యోగి )భర్త ఎన్.మోహన్ రావు(ఏపీలో జెనో అధికారి) పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్ షిప్ ఏరియాలో రెండు భవనాలను నిర్మించినట్లు అధికారులకు వివరించారు. ఇందులో ఒక భవనాన్ని పలు కుటుంబాలకు అద్దె ఇవ్వగా, మరో భవనాన్ని ఇంటి నంబర్ 13- 10/75 లో కాలేజీ విద్యార్థుల హాస్టల్ నిర్వాహన కోసం మూడేళ్ల అగ్రిమెంట్ తో ఏపీకి చెందిన వారి బంధువులకు అద్దెకు ఇచ్చారని తెలిపారు. సదరు వ్యక్తులు ఆరు నెలలు హాస్టల్ నిర్వహణకు వినియోగించారని, ఆ తర్వాత మూడు నెలల నుంచి ఓయో నిర్వహిస్తున్నారని అన్నారు. రెండు నెలల పాటు వెంకటేశం అనే వ్యక్తి ఏలాంటి అనుమతులు, నిబంధనలు పాటించకుండా ఓయోలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించారని తెలిపారు. పలు సందర్భాల్లో స్థానికులు ఓయోలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల విషయాన్ని ఇంటి యజమాని అరుణతో సహా నిర్వాహకుల దష్టికి తీసుకెళ్లి ఓయోను ఇక్కడి నుంచి తరలించాలని, లేదా మూసి వేయాలని కోరినప్పటికీ లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి యజమాని అరుణ లీజుకిచ్చిన బంధువుల(నగరంలో బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాలేజీ బాలురు, బాలికల హాస్టళ్లు నిర్వహిస్తున్న వారు)తో కలిసి కాకతీయ గ్రాండ్ హోటల్ పేరుతో ఓయోను సెప్టెంబర్‌లో మళ్లీ అధికారింగా ప్రారంభించారని వివరించారు. ఈ సారి హైదరాబాద్ నగరంలో నివసించే నార్త్ ఇండియన్ కు చెందిన రిసెప్షన్లను ఉద్యోగులుగా నియమించి సీసీ కెమెరాలను అమర్చి.. ఓయోను నిర్వహిస్తున్నారని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీలో రెసిడెన్షియల్ భవనంగా నిర్మించిన ఇంటిలో వ్యాపార కార్యకలాపాలుగా కాకతీయ గ్రాండ్ హోటల్ పేరుతో ఓయో నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వివరించారు. ఇందులోకి హైదరాబాద్ నగరంతోసహా శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న నార్త్



GOVERNMENT OF TELANGANA
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
POCHARAM MUNICIPALITY ,
MEDCHAL MALKAJGIRI DISTRICT.

Date: 13-09-2025

**PROPERTY TAX ASSESSMENT NOTICE**

In exercise of the powers conferred on Municipal Commissioner under Sections 58 and 92 of Telangana Municipalities Act, 2019, assessment of Property Tax is made as follows as per the information furnished by the applicant/available information

| | |
|---|---|
| Name of the Assessee | NOOKALA JAYA SANKAR, AVVARU ARUNA |
| S/o, W/o, D/o | N MOHAN RAO |
| Address & Location of the Property | Pocharam, POCHARAM |
| Zone No./ Village Name | POCHARAM MUNICIPALITY |
| Door No. allotted | 13-10/75 |
| PTIN Number (Property Tax identification Number) | 1228321652 |
| Reason for Assessment | |
| Property Tax effect Period | 2025-2026-1 |
| Plinth Area and Usage of the Building | |

| Floor No. | Total Plinth Area | Usage | Total ARV | Total Capital Value | Tax levied per Half year. |
|---|---|---|---|---|---|
| 0 | 1334 | Residential | 0 | 1244000 | 3024 |
| 1 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| 2 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| 3 | 1334 | Residential | 0 | 733700 | 1783 |
| Total Yearly Property Tax | | 16746 | | Total Half year Tax | 8373 |

TERMS AND CONDITIONS
1. This assessment order does not amount to regularisation of un-authorised constructions if any or made against sanctioned plan.
2. This assessment will be deemed to be cancelled, if it comes to notice that it has been obtained by fraud / deceit or mistake of fact.
3. This assessment doesn't confer any right on the site
4. The assessment order does not amount to regularisation of occupation of Government lands or objectionable lands.
5. The assessee if not satisfied with this assessment, she/he can file a revision petition before the Municipal Commissioner wit hin 30 days from the date of receipt of this notice.
6. The Assessee shall pay Property Tax every year before 30th June, for 1st half year and 31st December for 2nd half year tax to avoid payment of penalty.
7. If the Assessee fails to pay in above specify time is liable to pay simple interest of 2% per Month.
8. The Assessee can pay advance tax for complete year in advance i.e before 30th April of every year to avail 5% Rebate on Property Tax.
9. If the tax payer defaults to pay the tax in the prescribed period, theCommissioner after giving a notice to the defaulter owner or occupier disconnect the services of the premises
10. The Municipality is empowered to recover any arrears due towards any amount towards Municipal Revenue by following the procedure as contemplated for the recovery of land revenue under the provisions of sec 87 of the Telangana Municipalities Act, 2019.

ఇండియన్ కు చెందిన అమ్మాయిలతో సహా వివిధ నిర్మాణ ఇతర సంస్థల్లో పని చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు, బాలికలతో సహా కాలేజీ హాస్టళ్లకు చెందిన పలువురు విద్యార్థులను ఓయోకు తరలించి.. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. పెళ్లి కాని యువతీ, యువకులు, కాలేజీ విద్యార్థులు ఓయో తరలించటంతోపాటు వారితో అసాంఘిక కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ ఓయోలో బర్త్ డే పార్టీలతోసహా ఇతర పార్టీలు జరుగుతున్నాయని, ఈ పార్టీల్లో మద్యం, డ్రగ్స్ వంటి పదార్థాలను వినియోగిస్తున్నారని ఆరోపించారు. పార్టీల సందర్భంగా రాత్రి, పగటి వేళల్లో స్థానిక కాలనీ వాసులకు ముఖ్యంగా సమీపంలో ఉన్న ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులతోసహా వారిని తరలించే తల్లిదండ్రులకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఓయో నిర్వహిస్తున్న ఇళ్లు పూర్తిగా రెసిడెన్షియల్ కావటంతో.. పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందన్నారు.

ఈ ఓయోకు ఏలాంటి పార్కింగ్ స్థలం లేకపోవటంతో రోడ్డు పైన వాహనాలను పార్కింగ్ చేయటం వల్ల... ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులను వాహనాల్లో తీసుకొచ్చే వారి తల్లిదండ్రులకు కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ఓయోకు వచ్చిన వారికి స్కూల్ కాలనీ ప్రాంతానికి వెళ్లే వారి మధ్య ఘర్షణలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. దీంతో పక్కన నివసించే కాలనీ వాసులకు కూడా తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. సమీపంలో ఉన్న ఎస్ టి కాలనీ వాసులతోపాటు వివిధ పనులకు కోసం వెళ్లుతున్న మహిళా ఉద్యోగులు కార్మికులకు కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ ఓయో వల్ల స్థానికులు, కాలనీ వాసులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు. మద్యం, డ్రగ్స్ వినియోగం వంటి విషయాలపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించాలని కోరారు. కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా ఓయోను ఇక్కడి నుంచి తరలించాలని కోరారు. రెసిడెన్సియల్ భవనంలో వ్యాపార కార్యకలాపాలుగా కాకతీయ గ్రాండ్ హోటల్ పేరుతో ఓయోలో అసాంఘిక కార్యకలపాలు నిర్వహిస్తున్న సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.


## నిజాంపేట్ లో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ) :**శ్రీ దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని నాలుగవ రోజు గురువారం స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాలుగవ రోజు శ్రీ శివానంద గౌరీదేవి అమ్మవారు రూపంలో కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. శివానంద గౌరీ అంటే ఇటు శివా స్వరూపంలో ఐశ్వర్యాన్ని ఇస్తూ గౌరీ స్వరూపంలో ముత్తైదువులందరికి కూడా సౌభాగ్యాన్ని ఇచ్చే అమ్మవారుగా స్థానికులు ఇక్కడ ప్రతి ఏటా అమ్మవారికి ఉత్సవాలు జరిపిస్తారని కొలను శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా అమ్మవారు శివ నృత్య రూపంలో శివానంద గౌరీగా భక్తులకు దర్శనమిచ్చింది.

శివానంద గౌరీ రూప అమ్మవారిని దర్శించుకుంటే సౌభాగ్యం, ఐశ్వర్యం కలుగుతుందని స్థానిక భక్తులు భావిస్తారని అన్నారు. అనంతరం జరిగిన చండీ హెూమంలో పాల్గొని అమ్మవారిని ఆరాధించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బుర్ర అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాదిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాత్రికేయుడు సురేష్ మృతి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25, తెలంగాణ దిశ) :** సీనియర్ పాత్రికేయుడు మండే సురేష్ గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. గత 20 ఏళ్ళుగా పత్రికారంగంలో మల్కాజిగిరి ప్రాంత విలేఖరిగా పని చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం కాలు విరిగి కొలుకుంటున్న క్రమంలో గురువారం సాయంత్రం గుండెపోటు రావడంతో మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్, మల్కాజిగిరి, కాప్రా ప్రెస్ క్లబ్ ల నాయకులు, పలువురు పాత్రికేయులు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

# ఏంది ఎల్లేషా... ఈ బాగోతం...

## డీసీ మందలించిన తీరు మార్చుకొని ఎల్లయ్య...

### అక్రమ నిర్మాణదారుల నుంచి దండుకుంటున్న వసూళ్లు రాజా... ఈ ఎల్లయ్య



**కాప్రా, సెప్టెంబర్ 25, (తెలంగాణ దిశ) :**
ఆయన ఒక అధికారి కాదు... ఒక న్యాక్ ఇంజనీర్ కాదు..., ఒక చైన్ మెన్ కూడ కాదు... కానీ కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగంలో వసూళ్లు రాజా.. కేవలం కాంట్రాక్ట్ బేసిస్ లో తాత్కాలిక వర్కర్ గా పనిచేస్తున్న ఎల్లయ్య అనే ఈ వ్యక్తి అక్రమ నిర్మాణదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడన్న ఆరోపణలు గప్పుకుంటున్నాయి. కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారుల వద్ద అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. ఇందుకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేసే కాంట్రాక్టు వర్కర్ ఎల్లయ్య కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ వ్యవహారంపై మూడు పువ్వులు ఆరు కాయలు.. అన్న చందంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్, సూర్యానగర్ కాలనీ ప్రధాన రహదారిలో అదనపు అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ లేబర్ ఎల్లయ్య కాసులకు



కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. అధికారుల అండతో సదరు నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారు. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల గురించి గతంలో ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ వసూళ్ల దారుడు ఎల్లయ్య దురుబుద్ధికి కాప్రా సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకు తున్నారా ..? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాలను టౌన్ ప్లానింగ్ లేబర్ ఎల్లయ్య బేఖాతరు చేస్తున్నట్టు తెలుస్తుంది. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ లక్షల్లో జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో అధికారులకు ఏమైనా ఆమ్యామ్యాలు అందుతున్నాయా...? అని స్థానికులు గుసగుసలా డుకుంటున్నారు. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సదరు టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు అక్రమ నిర్మాణదార్లపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# దండిగా ఎరువులు ఎంటే ఎందుకు ఇవ్వరు?

**క్యూ లైన్లలో రైతులు పడిగాపులు పడుతుంటే చోద్యమా?**
**ఎరువు కోసం ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

**ఏలూరు, తెలంగాణ దిశ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ), ఆంధ్రప్ర దేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువులను సక్రమంగా అందించాలని, బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలను అరికట్టాలని, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతుల సమస్యలు తీరేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగా ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతుల కష్టాలను తీరుస్తామని, రైతులకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రైతులు పడుతున్న కష్టాలను ఇబ్బందులను తొలగించడానికి ఏమాత్రం ప్రయత్నం చేయడంలేదని విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు ఎండనక, వాననక ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు పడుతున్నారని,పెద్ద వయసు కలిగిన రైతులు క్యూ లైన్లలో నిలబడలేక చెప్పులు, కర్రలు, గొడుగులు, క్యూ లైన్లో పెట్టి ఎరువుల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం,అధికారులు ఇవేమి పట్టనట్లు వేల మెట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయని అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా వంద రూపాయలు అదనంగా, డీఏపీ బస్తా రెండు వందల అదనంగా నల్ల వ్యాపారుల విక్రయిస్తుంటే ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.నానో ఎరువులను వాడుకోవాలని చెబుతున్న ప్రభుత్వం మాటలు వింటే రైతులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానో ఎరువుల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మ-కై-÷-క కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తుందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరి పంట వేయవద్దని ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడవద్దని చెప్పడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటు-వంటి వ్యాఖ్యల వలన రైతాంగానికి, వ్యవసాయానికి తీవ్ర నష్టం జరిగే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరత సమస్యను పక్కదారి పట్టించే విధంగా మాట్లాడడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే విధంగా అధికారులను సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటు-న్న ఎరువుల కొరతను నివారించే ప్రయత్నం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి తక్షణమే యూరియా,డిఏపి వంటి ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.??సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎరువుల కొరత వలన అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు అన్ని ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు ఎరువులు సరిపడా ఉన్నాయని చెబుతున్నా రాష్ట్రంలోని రైతులు క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్న విషయం అధికారులు దృష్టికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. క్యూలైన్లలో రైతులను నిలబడవద్దని చెబుతున్న ప్రభుత్వం ఇంటింటికి అందించే కార్యక్రమం ఏమన్నా చేపట్టారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వినియోగించాలని చెబుతుంటే రైతులు మాత్రం నానో ఎరువుల వలన పంట దిగుబడి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం అధికారులు పరిశీలించాలని తెలిపారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించడం ద్వారా నానో ఎరువులను వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో 70 శాతం మాత్రమే వ్యవసాయం సాగు చేస్తున్నారని అటు-వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే యూరియా,డిఏపి అధికంగా ఉండాలి గాని కొరత ఎలా వచ్చిందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. 30శాతం సాగు తగ్గినప్పటికీ ప్రభుత్వం ఎరువులను అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉందా అని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న యూరియా,డిఏపి లను అరికట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యను నివారించాలని డిమాండ్ చేశారు.

# సేవాసమితి కార్యక్రమాలను

## విజయవంతం చేయండి : ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు




**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి సేవా సమితి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలి వేణి- సుధాకరరావు అన్నారు. సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి రామగుం డం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి- సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం సెంటినరీ కాలనీ, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇప్పించడం జరిగినదని, వారికి స్థానిక కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ ఖాదీ గ్రామౌద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గత సంవత్సరం వివిధ కోర్సులలో శిక్షణ పొందిన అభ్యర్థులు అందరూ హాజరుకావాలని, అలాగే ఈ సంవత్సరం కూడా సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంతాల నిరుద్యోగ మహిళలకు వివిధ రకాల ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన సేవా సభ్యులు సేవా కార్యదర్శిగా ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా బి.అరుణ లను ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మాజీ సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి లతోపాటు ఇతర సేవా సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# బురదమయం అవుతున్న బుగ్గ, ఖమ్మంతోగు గిరిజన గ్రామాల రహదారి అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ దిశ :** బురదమయం అవుతున్న బుగ్గ, ఖమ్మంతోగు గిరిజన గ్రామాల రహదారి అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ కోరుతూ భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ సందర్భంగా ఐటీడీఏ పీవో బి.రాహుల్ కి వినతిపత్రం అందజేసిన ట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మండల పరిధిలోని సుమారు రెండు వందల కుటుంబాలకు పైబడి జీవిస్తున్న గిరిజన, ఆదివాసి గ్రామాలైన బుగ్గ,ఖమ్మం తోగు, బుడుగుల రహదారి అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ మండల పరిధిలోని మణుగూరుకు సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బుగ్గ గిరిజన గ్రామానికి మరియు బుగ్గకు మరో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మం తోగు గిరిజన గ్రామానికి అక్కడికి మరికొద్ది దూరంలో ఉన్న బుడుగుల ఆదివాసి గ్రామాలకు రహదారి సౌకర్యం లేక గిరిజనులు ఆదివాసీలు కూడా తీవ్ర ఇబ్బందులక గురవుతున్నా రన్నారు విద్యా, వైద్యం నిత్యవసర వస్తువులు కొనుగోలుతోపాటు అటవీ ఉత్పత్తుల అమ్మకం కూడా ఈ రహదారిపై గిరిజనులు రాకపోకలు కొనసాగించాల్సి ఉంటుందనీ వర్షాకాలంలో వీరి కష్టాలు వర్ణనాతీతం అన్నారు. పాతికేళ్లకి నిర్మించిన రోడ్డును ప్రజల విజ్ఞప్తులతో అప్పుడప్పుడు సింగరేణి యాజమాన్యం తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నప్పటికీ వరద ధాటికి తిరిగి యధాతథంగా తయారవుతున్నాయన్నారు ప్రభుత్వాల వైపు నుండి ఇప్పటివరకు పక్కారోడ్డు పనులు జరగలేదన్నారు. దీంతో ద్విచక్ర వాహనాలతో గిరిజనుల ప్రయాణం కూడా సర్కస్ ఫీట్లను తలపింపజేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. అప్పుడప్పు డు అదుపుతప్పిన ద్విచక్ర వాహనాల ప్రమాదాలలో అనేకమంది గిరిజనులు ఆదివాసీలు కూడా గాయపడిన సంఘటనలు అనేకం ,పురుడు కోసం గర్భిణీ స్త్రీలను మెరుగైన వైద్యం కోసం మణుగూరు తరలించాలంటే కత్తి మీద సాము చేయడమేనని అంబులెన్స్ కూడా వెళ్ళలేని రహదారి స్థితి చివరికి ఈ గ్రామాలలో ఏదైనా శుభకార్యం జరిగినా జారుడు రోడ్డుకు భయపడి బంధువులు కూడా మొఖం చాటేస్తున్న పరిస్థితి తమ రోడ్డు గురించి ఈ గ్రామాల ప్రజలు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎందుకో ప్రభుత్వాలు స్పందించడం లేదనీ ఆయన వాపోయారు.కారణాలు ఏమైనా ఆదివాసి గిరిజన గ్రామాల రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ స్పందించి నిర్మాణం జరిగేలా చూడాలని అప్పటివరకు స్థానిక సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి రాకపోకలు కొనసాగేలా కనీస మరమ్మత్తులు నిర్వహించాలని ఆయన కోరారు.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

## ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉ పయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోల్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్స హించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

మంథని, తెలంగాణ దిశ : క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల 69వ జోనల్ పోటీలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలో క్రీడా స్థలాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ క్రీడాస్థలాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. అలాగే హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీ కూడా స్థాపించారని అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో ఒలంపిక్ పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తు%శీ%దని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, క్రీడలలో పాల్గొనడం ద్వారా, ఆనందం, ఉత్సాహం, సంతృప్తి వంటి సానుకూల భావోద్వేగాలు కలుగుతాయని అన్నారు.

# కోళ్లకు అంతు చిక్కని వ్యాధి



**విజయనగరం, తెలంగాణ దిశ :** అప్పటివరకు ఆ కోళ్లు అటూ ఇటూ తిరుగుతు న్నాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అంతుచిక్కని వ్యాధి తో చనిపోతున్నాయి కోళ్లు. దీంతో పౌల్ట్రీ ఫామ్ వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విజయనగరం జిల్లాలో కొత్తవలస మండలం విశాఖకు సరిహద్దు ప్రాంతంగా ఉంది. ఆ ప్రాంతంలో వందలాది కోళ్ల ఫారంలు ఉంటాయి. బ్రాయిలర్ కోళ్ల జోన్ గా కూడా ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట.. విశాఖ జిల్లాకు సంబంధించి కోటపాడు, దేవరపల్లి మండలాల్లో వందల సంఖ్యలో కోళ్ల ఫారం లు ఉంటాయి. అయితే గత వారం రోజులుగా లక్షల కోళ్ళు మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తోంది. రామలింగాపురం లోని ఓ కోళ్ల ఫారంలో రెండు రోజుల వ్యవధిలో 38వేల నాటు కోళ్లు చనిపోయాయి. దీంతో ఇది వైరస్ అని తేలిపోయింది. ముందుగా బ్రాయిలర్ కోళ్లు లక్షలాదిగా చనిపోయాయి. ఇప్పుడు ఆ వైరస్ నాటు కోళ్లకు సైతం సోకింది. దీంతో ఫారంలలో కోళ్లు చనిపోవడంతో ఖాళీగా కనిపిస్తున్నాయి. రామలింగా పురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారం పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతున్నాడు. అవన్నీ చనిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వాస్తవానికి బ్రాయిలర్ కోళ్లతో పోల్చుకుంటే నాటు కోళ్లు వ్యాధులకు తట్టుకుంటాయి. అటువంటి కోళ్లు ఇప్పుడు మృత్యు వాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా డిసెంబరు, జనవరిలో కోళ్లు చలికి తట్టుకోలేవు. ఆ సమయంలో ఎక్కువగా చనిపోతుంటాయి. లక్ష కోళ్ళు ఉన్న ఫారంలో 20 నుంచి 50 కోళ్లు ప్రతిరోజు చనిపోవడం సర్వసాధారణం. కానీ అంతకుమించి చనిపోతే మాత్రం ఆలోచించదగ్గ విషయం. కోళ్ల ఫారం నిర్వహకులు దాదాపు 20 వరకు వ్యాక్సినేషన్లు చేస్తారు. ఐ డ్రాప్స్ సైతం వేస్తారు. కానీ ఇప్పుడు అంతు చిక్కని వైరస్ తో కోళ్లు చనిపోతుండడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు. చనిపోయిన కోళ్లకు సంబంధించి శాంపి ల్స్ ను సేకరించారు. విజయవాడ ల్యాబ్ కు పంపించారు. అక్కడ నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్లను శుభ్రం చేయాలంటున్నారు అధికారులు. వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని సూచిస్తున్నారు. అయితే ఒకేసారి లక్షల కోళ్లు మృత్యువాత చెందడంతో కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఇక్కడి కోళ్ల ఫారాలు ప్రముఖ కంపెనీల హేచరీలతో ఒప్పందం చేసుకుంటాయి. కోడి పిల్లలతో పాటు దాణాను కూడా అందిస్తాయి. అయితే ప్రస్తుతం కోడి ఉత్పత్తి అవుతున్న తరుణంలో ఈ వైరస్ రావడంతో భారీగా నష్టపోయారు ఫారం యజమానులు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# మనిషి 150 ఏళ్లు బతకొచ్చా..

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య అమరత్వం గురించి చర్చకు రావడం ఆసక్తిని రేపుతున్నది. అవయవ మార్పిడి ద్వారా ఎవరికైనా అమరత్వం సాధ్యమేనా? ఈ ఆసక్తికర చర్చ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగింది. బీజింగ్‌లో మిలిటరీ కవాతు సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న వేళ చర్చకు వచ్చిన అనూహ్యమైన అంశమిది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించారు.''మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నా యవ్వనవంతులు అవుతున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచొచ్చు""ఈ శతాబ్దంలో మనిషి 150 ఏళ్లవరకు జీవించడం కూడా సాధ్యం కావచ్చని అంచనా వేస్తున్నారు" అని కూడా ఆయన చెప్పారు. షాంఘై సదస్సు సందర్భంగా బీజింగ్‌లో నిర్వహించిన మిలిటరీ కవాతు సందర్భంగా భేటీ అయిన ఈ ఇద్దరు అవయవాల మార్పిడి అంశంపై హా ట్ మైక్‌లో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించడం గమనార్హం.'ఇటీవలే మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నప్పటికీ యవ్వనవంతులుగానే కనిపిస్తున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరం చేసి అమరత్వం సాధించేందుకు అవయవాల మార్పిడి ఉ పయోగపడుతుందేమో' అని పుతిన్ వివరించారు. అయితే ఈ విషయాలేవి బయటికి రాకుండా వారిద్దరు చిరునవ్వుతో ఏదో సరదా సంభాషణ జరుగుతున్నట్లుగా నటించారు. కానీ సామాజిక మాధ్యమం పుణ్యమా అని వీరి మాటలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం పుతిన్, జిన్‌పింగ్‌ల వయస్సు 72 ఏళ్లు. ఈ ఇద్దరు తమ దేశాలకు శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని తాపత్రయపడేవాళ్లే. తన అధికారం నిలబెట్టుకోవడం కోసం పుతిన్ 2036 వరకు, అంటే అతనికి 83 సంవత్సరాలు వచ్చే వరకు రష్యాకు అధ్యక్షుడిగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చేయడం గమనార్హం. మరోవైపు జిన్‌పింగ్ కూడా 2018లోనే చైనా అధ్యక్ష పదవికి కాలపరిమితి తొలగించి బతికున్నంత వరకు తానే అధ్యక్షుడిగా ఉండేలా వీలు కల్పించుకున్నారు. బతికినంత కాలం తామే అధ్యక్షులుగా కొనసాగాలని భావించిన వీళ్ల అమరత్వం గు రించి మాట్లాడుకోవడం పెద్ద విషయమే కాదు. మరి అవయవ మార్పిడి తో అమరత్వం సాధ్యమేనా అన్న విషయం ఆరా తీస్తే.. అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయి. ఎన్‌హెచ్ఎస్ బ్లడ్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రకారం.. గత 30 సంవత్సరాల్లో ఒక్క యూకేలోనే అవయవ మార్పిడి ద్వారా లక్ష మంది ప్రాణాలను రక్షించినట్టు తె లుస్తోంది. జర్నల్ ఆఫ్ మెడికల్ ఎకనామిక్స్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం మూత్రపిండాల సగటు ఆయుర్దాయం 15 నుంచి 20 సంవత్సరాలు, కాలేయం 20 సంవత్సరాలు, గుండె 15 సంవత్సరాలు, ఊ పిరితిత్తులు 10 సంవత్సరాలు అని తేలింది. పుతిన్, జిన్ పింగ్‌లు కూడా బహుశా బహుళావయాల మార్పిడి గురించే మాట్లాడుకొని ఉంటారు. చివరగా ఇదే సైనిక కవాతు ప్రదర్శనలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అయితే పుతిన్ భేటీ అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ఆశ్చర్యపరిచాయి. కిమ్ వెళ్లిపోగానే.. వారు కూ ర్చున్న ప్రదేశం వద్దకు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని అదే పనిగా శుభ్రం చేస్తే, మరొకరు ఆయన వాడిన గ్లాస్‌ను జాగ్రత్తగా తీసుకెళ్లిపోయాడు. కిమ్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లే కుండా, ఆయన డీఎన్ఏ ఎవరికీ చిక్కకుండా ఇలా వ్యవహరించి ఉ ంటారు. ఇప్పుడు శరీరం తిరస్కరించని అవయవాలను సృష్టించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇందుకోసం జన్యుమార్పిడి చేసిన పందులను దాతలుగా వినియోగిస్తున్నారు. మానవ శరీరానికి సరిపోయే ట్రాన్స్‌ప్లాంటెడ్ అవయవాన్ని తయారుచేసేందుకు సీఆర్ఐఎస్‌పీఆర్ అని పిలిచే జన్యు ఎడిటింగ్ సాధనంతో పందిలోని కొన్ని జన్యువులను తొలగించి, మానవ జన్యువులను జోడించారు. ఇందుకోసం ప్రత్యేకమైన పందులను పెంచుతున్నారు. వాటి అవయవాల సైజు మనుషులకు సరిపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఈ రంగం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నా, గుండె, కిడ్నీ ఆపరేషన్లు జరిగిపోయాయి. ఈ ఆపరేషన్ల కోసం అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్ రంగంలో మార్గదర్శకులుగా నిలిచిపోతారు. వారిద్దరూ మరణించినప్పటికీ ఒక జాతికి చెందిన కణాలు, కణజాలాలు, అవయవాలను మరో జాతిలోకి ప్రవేశపెట్టడానికి ఉపయోగపడే అడ్వాన్స్ జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సహాయకారులుగా నిలిచారు. మరోపక్క మానవ కణాలనుంచే కొత్త అవయవాలను సృష్టించే పద్ధతి కూడా పెరుగుతోంది. శరీరంలోని ఏ కణంలోనైనా, కణజాలంలోనైనా పెరిగే సామర్థ్యం స్టెమ్ సెల్స్‌కు ఉంది. డిసెంబర్ 2020 లో యూకే పరిశోధకులు (యుసిఎల్ ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్) మానవ రోగ నిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన థైమస్‌ను సృష్టించడంలో విజయం సాధించారు. మూలకణాలు, బయో ఇంజినీరింగ్ స్కాఫోల్డ్ సాయంతో దీన్ని రూపొందించారు. దీనిని ఎలుకలకు అమర్చినప్పు డు, ఇది బాగా పనిచేస్తున్నట్టు కనిపించింది. రోగి కణజాలం నుంచి మూలకణాలను ఉపయోగించి మానవ పేగులోని ఒక భాగాన్ని పెంచినట్లు లండన్‌లోని గ్రేట్ ఆర్మండ్ స్ట్రీట్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సాంకేతికత ఏదో ఒక రోజు పిల్లల పేగులలో సమస్యలను పరిష్కరించడానికి బాటలు పరుస్తుంది. కానీ ఈ పరిశోధన వ్యాధుల చికిత్స కోసమే కానీ, ప్రజల ఆయుర్దా యాన్ని 150 సంవత్సరాలకు పెంచడానికి కాదు. గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌తో భేటీ అయిన అనంతరం ఇలాంటి జాగ్రత్తలే తీసు కున్నారని సమాచారం. ఆయన మలాన్ని తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఒక సూట్‌కేసుతో బాడీగార్డులు రావడం గ మనార్హం. తమ ఆరోగ్యా నికి సంబంధించిన విషయాలు బయటపడ కుండా ఉండేందుకే ప్రపంచ నేతలు ఇలా జాగ్రత్తలు పాటిస్తున్నారేమో!

## శాతవాహన ఉపకుల పతికి ప్రశంసాపత్రం

**కరీంనగర్, తెలంగాణ దిశ :** శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ కు విశ్వవిద్యాలయంలో సమర్థవంతంగా నిర్వహిస్తున్న విధులను, బాధ్యతలను పురస్కరించుకొని ఈ ఏడాది ఉత్తమ అధికారిగా గుర్తించి జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతికే ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ ను కలిసి అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో విశ్వవిద్యాల యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా చర్చించారు.



# పాకిస్తాన్ భారీ ప్రాజెక్ట్ నుండి వైదొలిగిన చైనా



బీజింగ్ : పాకిస్తాన్ భారీ ప్రాజెక్ట్ నుండి చైనా వైదొలిగింది. దీంతో పాకిస్తాన్ కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. చైనా–పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్‌లో 17.6వేల కోట్ల అతిపెద్ద ప్రాజెక్ట్ అయిన కరాచీ–రోహ్రీ రైల్వే అప్‌గ్రేడ్ ప్రాజెక్ట్ నుండి చైనా వైదొలిగింది. ఈ ప్రాజెక్ట్ చైనా వాయువ్య ప్రాంతమైన జిన్జియాంగ్‌ను పాకిస్తాన్ ఓడరేవు నగరం గ్వాదర్‌తో కలుపుతుంది. భారతదేశం–చైనా సంబంధాలు మళ్లీ బలపడుతున్న సమయంలో చైనా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్‌పై భారతదేశం తన వ్యతిరేకతను వ్యక్తం చేసింది. పాకిస్తాన్ ఇటీవల అమెరికాపై ఎక్కువగా ఆధారపడటం కూడా చైనా నిర్ణయానికి కారణమని నివేదించబడింది. దశాబ్దానికి పైగా విఫలమైన చర్చల తర్వాత పాకిస్తాన్ రుణం కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి)ని సంప్రదించింది. చైనా యొక్క బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో 1,800 కి.మీ. కరాచీ–పెషావర్ రైల్వే అప్‌గ్రేడ్ ఒక ప్రధాన ప్రాజెక్ట్‌గా ఉంది. దీనిని ఎంఎల్1 అని కూడా పిలుస్తారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్‌లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి చైనా గతంలో తన అయిష్టతను వ్యక్తం చేసినట్లు కూడా సమాచారం. ఇటీవల బీజింగ్‌ను సందర్శించిన పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ కూడా ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ, చైనా తన నిర్ణయంలో దృఢంగా ఉంది.బలూచిస్తాన్‌లోని రాగి, బంగారు గనులకు రవాణాను సులభతరం చేయడానికి రైల్వేను అప్‌గ్రేడ్ చేయడానికి పాకిస్తాన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల అమెరికా ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తిని కనబరిచింది. 3,000 కిలోమీటర్ల ఆర్థిక కారిడార్‌లో భాగమైన వివిధ ప్రాజెక్టుల కోసం పాకిస్తాన్‌కు వచ్చే చైనా అధికారులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయి. వారికి భద్రత కల్పించడంలో తాను విఫలమవుతున్నానని షాబాజ్ సమావేశంలో అంగీకరించినట్లు కూడా సమాచారం. ఆర్థిక కారిడార్ కోసం చైనా 5.28లక్షల కోట్లు ప్రకటించింది.

# నీళ్లు పుష్కలం.. కాల్వ అధ్వానం..!



**ఎల్కతుర్తి, తెలంగాణ దిశ :** వృథాగా పోయే వాగు నీటిని గొలుసు కట్టు చెరువులకు మళ్లించాలన్న రైతుల సంకల్పం మూడు రోజుల ముచ్చటగానే మిగిలిపోయింది. బీఆర్ఎస్ హయాంలోకోట్లు వెచ్చించి నిర్మించిన మాటు కాల్వ (ఫీడర్ ఛానెల్) ఒక్క భారీ వర్షానికే ఐదారు చోట్ల గండ్లు పడి, పూడికతో నిండిపోయింది. శాశ్వత నీటి కరువును తీరుస్తుందని భావించిన ఈ కాల్వ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనికిరాకుండా పోయింది. కాల్వను పునరుద్ధరిస్తే ఆరు చెరువుల కింద దాదాపు రెండు వేల ఎకరాల ఆయకట్టు రైతులకు లాభం కలిగే అవకాశం ఉంది.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం, హసన్‌పర్తి మండలం అన్నసాగర్ గ్రామాల సరిహద్దులో పెద్ద వాగు ప్రవహిస్తోంది. ధర్మసాగర్ రిజర్వాయర్ మత్తడి నీరు, ఇనుపరాతి గుట్టల్లోని జాలు నుండి వచ్చే నీరు, పలు గొలుసుకట్టు చెరువుల మత్తడి నీళ్లు పెద్దవాగు గుండా ప్రవహించి కమలాపూర్ మండలం శనిగరం వాగులో, అటు నుండి మానేరు వాగులో కలుస్తాయి. ఏడాదిలో దాదాపు ఐదు నెలల పాటు ఈ వాగు ప్రవాహం కొనసాగుతుంది.

వాగుపై చెక్ డ్యాం..: వృథా నీటికి అడ్డుకట్ట కట్టి గొలుసుకట్టు చెరువులకు మళ్లించేందుకు 1985లో అప్పటి ఇంజినీర్లు అన్నసాగర్%–%ఎల్కతుర్తి శివారులో వాగుకు అడ్డుగా చెక్ డ్యాం (మాటు) నిర్మించి ఎల్కతుర్తి వైపు షటర్లు బిగించారు. అక్కడి నుండి కాలువ ద్వారా బోడికోని కుంట, మల్లన్నకుంటను కలుపుతూ ఎల్కతుర్తి ఊర చెరువు వరకు తవ్వారు. కానీ, గతంలో కురిసిన భారీ వర్షాలకు కాల్వ తెగిపోయింది. బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తరువాత మిషన్ కాకతీయలో భాగంగా కాల్వ పునరుద్ధరణకు నిధులు కేటాయించింది.

కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..: చెక్ డ్యాం నుండి ఎల్కతుర్తి ఊర చెరువు వరకు 2.4 కిలోమీటర్ల మేర కాలువ, మధ్యలో మూడు బ్రిడ్జిలు, రెండు చోట్ల షటర్లతో పాటు ఎల్కతుర్తి చెరువులో పూడికతీత, మత్తడి, తూము, బతుకమ్మ విగ్రహం, బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేయడానికి రెండున్నర కోట్లు విడుదలయ్యాయి. బీఆర్ఎస్ నేత బినామీ అయిన ఓ కాంట్రాక్టర్ ఈ పనులను చేపట్టాడు. మాటు నుండి ఉన్న కాల్వకు రెండు వైపులా కట్ట పోవాల్సి ఉన్నా, ఒకవైపు మట్టి పోసి, మరోవైపు వదిలేశాడు. వర్షాలు కురిసిన సమయంలో వచ్చిన వరద నీరు ఈ కాలువలోకి చేరి ఎక్కడికక్కడ కట్ట తెగిపోయింది. కాలువనిండా పూడిక చేరింది. కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేయడంతో కాల్వ పనికిరాకుండా పోయింది. కాల్వలో తుమ్మ, తుంగ మొలిచి నీళ్లు వెళ్లలేని పరిస్థితి వచ్చింది.

చందాలు వేసుకొని..: గత ఏడాది వాగు నీటిని ఎల్కతుర్తి, చింతలపల్లి రైతులు పొలాలకు మళ్లించుకునేందుకు తలా కొంత చందాలు వేసుకున్నారు. వీరికి ఎల్కతుర్తి ముదిరాజ్‌లు తోడై సంఘం నుండి కొన్ని డబ్బులు వెచ్చించి జేసీబీ సాయంతో తాత్కాలిక మరమ్మతులు చేసి చెరువులు నింపారు. కాల్వకు మోటార్లు వేసి రైతులు పంటలు పండించుకున్నారు. కానీ, ప్రస్తుతం కాల్వ నిరుపయోగంగా మారి చెత్త, చెదారంతో నిండిపోయింది.

రెండు వేల ఎకరాలకు నీరు..: పెద్దవాగు గుండా మానేరులో కలిసే నీటిని చెక్ డ్యాం ద్వారా మళ్లిస్తే ఎల్కతుర్తి, సూరారం, దండేపల్లి గ్రామాలలో ఆరు గొలుసుకట్టు చెరువులు నిండే అవకాశం ఉంది. అలాగే ఎల్కతుర్తి, చింతలపల్లి గ్రామాలలో నీటి కరువు తీరుతుంది. ఆయా గ్రామాల్లో భూగర్భజలాలకు కొదువ ఉండదు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి కాల్వను పునరుద్ధరించాలని, సీసీ లైనింగ్ వేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## తన భూమిలో నిల్వ చేసిన ఇసుక ఖాళీ చేయించాలని వినతి

**పెద్దపల్లి, తెలంగాణ దిశ :** లీజు గడువు తీరిపోయినా, తన భూమిలో నిల్వ ఉంచిన ఇసుకను తీయాలని ఎన్నిసార్లు చెప్పినా లీజుకు తీసుకున్న వ్యక్తి స్పందించడం లేదని, వెంటనే తన భూమిలో నిల్వ ఉన్న ఇసుకను ఖాళీ చేయించాలని పెద్దపల్లిలో అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేసినట్లు మంథని ముత్తారం మం డలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తెలిపారు. ఈమేరకు పిర్యాదు కాపీలను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కు అందజేశాడు. తన భూమిని ఇసుక రీచ్ కోసం కౌలుకు తీసుకున్న వ్యక్తి 2 ఏళ్ళు కౌలు చెల్లించి రీచ్ నిలిపివేయ డంతో గత 2 ఏళ్లుగా కౌలు ఇవ్వకుండా దాదాపు 200 లారీలు ఇసుక నిల్వ ఉంచాడని అదనపు కలెక్టరుకు వివరించినట్లు తెలిపాడు. సదరు వ్యక్తికి ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోక పోవడం తో ముత్తారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వాయిదాల పేరుతో దాటవేస్తున్నాడని భూమయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తన సమస్యను పరిష్కరించి ఇసుకను ఖాళీ చేయించాలని వినతి పత్రంలో కోరాడు.



# ఆయన " దర్శనం " లేకుంటే "ఆనందం "లేదు..?

## ఆర్ వో ఆఫీస్ లో సబ్ రిజిస్టర్ వింత పోకడ!

**వరంగల్, తెలంగాణ దిశ :** సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనుకున్న పనులు జరగాలంటే ఆయన దర్శనం కావాలి.లేకుంటే ఆనందమే లేదు. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నమోదు అవుతున్నాయి, వాటి వెనుకఉన్న ఆమ్యామ్యాలా సంగతి చూసేది "సుదర్శన "మేనని కార్యాలయం లో అందరూ గుసగుసలాడుకుంటున్నారు. ఐనా ఇవేమీ పట్టించుకోని ఆ సబ్ రిజిస్టర్ వింత పోకడ పట్ల కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్యాలయంకు వస్తున్న ప్రజలు విస్తూ పోతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా రిజిస్టర్ ఆ ప్రైవేట్ వ్యక్తిపై మండిప డినట్లు ప్రచారం జరిగింది. అతన్ని కార్యాలయంలోకి రానివద్దని ఆ సబ్ రిజిస్టర్ కు మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వం నియమించిన ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మినహా ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయం కు ఎందుకు వస్తారని అలాంటివారిని పనులకు పురమాయించడం పై ఆయన తీవ్రంగా మందలించినట్లు తెలిసింది. జిల్లా అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా ఆ సబ్ రిజిస్టర్ దర్శనంపై మక్కువను పెంచుకున్నాడని,ఆయన లేకుంటే రోజువారి అక్రమ వసూళ్లు ఎక్కడ చేజారి పోతాయి అన్న ఆందోళన ఆయనలో చోటు చేసుకున్నట్టు సిబ్బంది బహిరంగంగా మాట్లాడుకుం టున్నారు. హన్మకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గతంలో డాక్యుమెంట్ రైటర్ గా పనిచేసే ప్రైవేట్ వ్యక్తి కార్యాలయంలోని ఒక క్యాబిన్లో కూర్చొని ఫోటోలు తీయడం చర్చ మారింది. ఆ సంఘట నలు మరువక ముందే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం పెరగడంపై జిల్లా ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా స్థాయి అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా ఆ సబ్ రిజిస్టర్ తనకు నచ్చిన వ్యక్తులను కార్యాలయంలో నియమించుకొని పని చేయించుకోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆ వ్యక్తి కార్యాలయంలోని రిజిస్ట్రే షన్ కాగితాలను అందించే క్యాబిన్లో ఉంటూ విధులు నిర్వహించడం ఏమిటని ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. చక్కబెట్టడానికి దర్శనాన్ని నియమించుకున్నాడన్న ప్రచారం సర్వత్ర వినిపిస్తోంది.దీనికి తోడుగా ఆ సబ్ రిజిస్టర్ కొంతమంది డాక్యుమెం ట్ రైటర్లను నియమించుకొని వసూళ్ల బాగోతాన్ని చేపట్టి జేబులనిం పుకుంటున్నాడని కొందరు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలకు వేళల్లో జీతాలు తీసుకుంటూ కార్యాలయం కు వచ్చే ప్రజలవద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేయడంపై ఆ సబ్ రిజిస్టర్ తీరును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన కారు.. ఒకరికి తీవ్ర గాయాలు



**కార్వాన్, తెలంగాణ దిశ :** అతివేగంతో ఓ కారు బైకును ఢీ కొట్టడంతో గాయాలపా లైన ఘటన టోలి చౌకి షేక్ పేట్ ప్రాంతంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. టోలిచౌకిలోని షేక్‌పేట్ ఫ్లైఓవర్ వంతెన సమీపంలో తెల్లవారుజామున వేగంగా వస్తున్న వెర్నా కారు డ్రైవర్ ఇద్దరు వ్యక్తులతో ప్రయాణిస్తున్న రాపిడో బైక్‌ను ఢీకొట్టడంతో బైక్ రైడర్లు వేణు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డారు. కారు నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొట్టి, రోడ్డు అవతలి వైపు బోల్తా పడింది. కారులో ఉన్న నలుగురు వ్యక్తులు మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు. ఇక టోలిచౌకి పోలీసులు.. గాయపడిన వారిని ఆలివ్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. కాగా డ్రైవర్ సునీల్‌ను, అతని ముగ్గురు సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వినియోగదారుల విద్యుత్ సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**పెద్దపల్లి, తెలంగాణ దిశ :** మండలంలోని బొంపెల్లి గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల సమస్యలు, వాటి పరిష్కారాలపై మంగళవారం సమావేశం ఉంటుందని విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ చైర్మన్ వేణుగోపాల్ చారి తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీస్ లు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధికరణ తదితర సమస్యలతో పాటు ఏమైనా అపరిష్కృత సమస్యలు ఉంటే తమ దృష్టికి రాతపూర్వకంగా అందించాల ని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పలు శాఖల విద్యుత్ అధికారులు పాల్గొంటారన్నారు. వినియోగ దారుల సమస్యలు తీరుతా యని దీనిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఏం మాయ చేశాడో..!





'చైనా చీకటి వలయంలో భారతదేశం చిక్కుకుపోయిందని' విమర్శలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని గంటలు గడిచాక మాటమార్చి 'భారత అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని' పేర్కొన్నారు. 'మోడీ గొప్ప ప్రధానమంత్రి' అని కొనియాడారు. అంతే.. ట్రంప్ మాటలు మీడియాలో వచ్చీరాగానే మన ప్రధాని మోడీ 'ట్రంప్ భావాలను, భారత్ అమెరికా సంబంధాలపై ఆయన సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నాని' ఎక్స్ వేదికగా ప్రకటించేశారు. మన సరుకులపై 50 శాతం సుంకాలు విధించి, మన దేశ రైతులను, కార్మికులను కన్నీరు పెట్టిస్తూ, విద్యార్థి యువజనుల అశలు అడియాసలు చేస్తున్న ట్రంప్ గురించి ప్రధాని మోడీకి అంత 'సానుకూలత' ఎందుకో? భారత సరుకులపై ఏకపక్షంగా విధించిన అధిక సుంకాల ఎత్తివేత లేదా కనీసం తగ్గింపు గురించి అసలు ప్రస్తావించకనేపోయినా 'మోడీ గొప్ప ప్రధాని' అని కితాబివ్వడంతోనే ట్రంప్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రంప్ 'ఏం మాయ చేశాడో..!' అని జనం అనుకుంటున్నారు. కానీ అసలు కారణాలు వేరే వున్నాయి.

జియో పొలిటికల్ వ్యూహాలు: గత వారం షాంఘైలో జరిగిన ఎస్‌సిఓ సదస్సు సందర్భంగా చైనా, భారత్, రష్యా దేశాల అధినేతలు కలుసుకోవడం, ముగ్గురూ ముచ్చటించుకోవడం, ఇద్దరేసి అధినేతలు విడిగా వన్ టు వన్ చర్చించడం ప్రముఖ అంతర్జాతీయ పరిణామంగా గణుతికెక్కింది. బ్రిక్స్ సదస్సు జరిగిన కొద్ది వారాలకే ఈ పరిణామం సంభవించింది. ఈ క్రమంలోనే ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం 80వ వార్షికోత్సవం సందర్భంగా చైనా తన సైనిక పాటవాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఆ సందర్భంలో చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాధినేతలు ఒక వేదికపై నిలిచారు. ఈ పరిణామాలన్నిటినీ క్రమ పద్ధతిలో పరిశీలిస్తే ఇప్పుడున్న ప్రపంచ బలాబలాల్లో మార్పులకు దారి తీస్తున్నట్టు స్పష్టమవుతోంది. తొలుత భారత రష్యాలను చైనాకు వదిలేశామనీ, ఆ తరువాతి రోజు రష్యా, చైనా, ఉత్తర కొరియా తమపై కుట్ర చేస్తున్నాయన్న ట్రంప్ మాటల్లోనే ఈ విషయం వ్యక్తమయ్యింది. ఏకపక్ష ధోరణులతో ముందుకురుకుతున్న అమెరికాకు ముకుతాడు వేసేలా బహుళ ధృవ ప్రంచం దిశగా సాగుతున్న ఈ పరిణామాలతో ట్రంప్ షాక్ తిన్నాడు. చైనా పలుకుబడి, ప్రభావాలను తగ్గించడం అమెరికా లక్ష్యం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల స్నేహంగా వున్నప్పటికీ రష్యా చారిత్రకంగా అమెరికాకు శతృ దేశం. కాబట్టి భారత్‌ను (మోడీని) 'మచ్చిక' చేసుకోవాలనే దుర్బుద్ధితోనే ఈ వ్యాఖ్యలు చేశారన్నది నిర్వివాదాంశం. ఇది ముమ్మాటికీ అమెరికా జియో పొలిటికల్ వ్యూహంలో భాగమే! దేశీయంగానూ ట్రంప్ సర్కారుపై ఒత్తిడి పెరుగుతోంది. సుంకాలపై కోర్టులు ఉత్తర్వులిచ్చాయి. తాజాగా సుప్రీం కోర్టులో 250 పేజీల అఫిడవిట్‌తో ట్రంప్ ప్రభుత్వం బుధవారంనాడు అపీల్ చేసింది. భారత్‌తో 27 సంవత్సరాలుగా నిలకడైన వాణిజ్యం సాగుతోందనీ ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంతో గిల్లి కజ్జాలు తెచ్చుకోవద్దని అమెరికా పౌర సమాజం చర్చిస్తోందని మీడియా కథనాలు వచ్చాయి. కనుక ఇంటా బయటా ఒత్తిళ్లతోనే ట్రంప్ మాట మార్చారు.

**సుంకాల సంగతేమిటి?:** ట్రంప్ వ్యూహం సరే కానీ మోడీ మహాశయుని సానుకూల వ్యాఖ్యల మాటేమిటి? సుంకాల తగ్గింపు గురించి గానీ వినాశకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి కానీ మాట మాత్రం కూడా ప్రస్తావించకపోయినా ట్రంప్ భావాలు.. అమెరికాతో సంబంధాలు అంటూ మోడీ ఎందుకంతలా మురిసిపోయారు? అంటే దేశ ప్రయోజనాలు ఏమైపోయినా 'మోడీ గొప్ప ప్రధాని' అన్న మాటలతోనే పరవశించిపోతారా? ఇవీ సగటు భారతీయుల ప్రశ్నలు. ట్రంప్ ఏప్రిల్ 5న ప్రపంచ దేశాలన్నిటిపైనా దిగుమతి సుంకాలు అపరిమితంగా పెంచాడు. ఆ తరువాత ఏప్రిల్ 9న మరికొన్ని ఎంపిక చేసుకున్న దేశాలపై మరింత అదనపు సుంకాలు విధించాడు. గట్టిగా ప్రతిఘటించిన చైనా, మెక్సికో వంటి దేశాలతో దారికివచ్చి సుంకాలు తగ్గించక తప్పలేదు. అయితే, మన దేశంపై మాత్రం అంతకంతకూ సుంకాలు పెంచే వైఖరి కొనసాగిస్తోంది. భారత్ నుండి దిగుమతయ్యే టెక్స్‌టైల్స్, దుస్తులు, రొయ్యలు, చేపలు ఇతర సముద్ర ఉత్పత్తులు, లెదర్, వజ్రాభరణాలు.. ఇలా అన్నిటిపైనా ట్రంప్ ప్రభుత్వం సుంకాలు పెంచింది. గతంలో 2.5 శాతం ఉన్న సుంకాలను 50 శాతానికి పెంచింది. దాదాపు లక్ష కోట్ల రూపాయల భారత ఎగుమతులపై ప్రభావం పడుతుందని అంచనా. జిడిపి వృద్ధి రేటు క్షీణిస్తుందని ఆర్థికవేత్తలు నిర్ధారించారు.

సందట్లో సడేమియా: వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై మన దేశం విధిస్తున్న సుంకాలను ఎత్తివేయించి భారతీయ మార్కెట్లను అమెరికా దిగుమతులతో నింపేయాలన్న ఎత్తుగడతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం గత ఏడాది కాలంగా అమెరికా ముమ్మర యత్నాలు చేస్తున్నది. దాంతో మన దేశ వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తుల ధరలు పడిపోతాయి. అంతేగాక జన్యు మార్పిడి విత్తనాలతో మన వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేయాలన్న కుట్ర కూడా దాగివుంది. మోడీ ప్రభుత్వం పార్లమెంటునుగానీ, రాష్ట్రాలను గానీ విశ్వాసంలోకి తీసుకోకుండా అమెరికాతో ఒప్పందాలకు అడుగులు వేసింది. రష్యా నుండి చమురు కొనుగోళ్లు ఆపేయాలని అమెరికా ఒత్తిడి చేస్తున్నా కొనసాగిస్తూనేవున్నాం కదా! అని కొందరంటారు. 'ప్రపంచంలో ఎక్కడ చౌకగా దొరికితే అక్కడే ఆయిల్ కొంటాం' అని మన విదేశాంగ శాఖ కార్యదర్శి ఏనాడో వివరించారు. కాబట్టి రష్యా నుండి చమురు కొనుగోలు మన దేశ వాణిజ్య ప్రయోజనాల కోసమేనన్నది స్పష్టం. అంతేగాక రష్యా చమురును భారత్‌లో శుద్ధి చేసి, ఇతర దేశాలకు అమ్మి భారీగా లాభాలు మూటకట్టుకుంటున్నది అంబానీ వంటి దేశీయ కార్పొరేట్లు!

ఆత్మగౌరవం మాటేమిటి?: ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారుల పేరుతో భారతీయుల కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి స్వదేశానికి పంపితే మోడీ ప్రభుత్వం కిమ్మనకుండా ఉండిపోయి దేశ ప్రతిష్టను దిగజార్చింది. వీసా నిబంధనలు కఠినతరం చేయడం, అమెరికాలో ఏ కోర్సులు చదవొచ్చు, ఎంత కాలం ఉండొచ్చు, అక్కడ రోజువారీగా ఎలా వ్యవహరించాలి వంటి అనేక విషయాల్లో విషమ షరతులు విధించడంతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికాకు పోవాలన్న ఎంతోమంది విద్యార్థుల ఆశలు అడియాసలవుతున్నాయి. ఇటువంటివేవీ మారకుండానే అమెరికాపట్ల జిమ్మిక్కులకు పాల్పడడం ప్రధానికి తగదు. మన దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడుకునేందుకు స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించాలి. వాణిజ్య యుద్ధానికి అడ్డుకట్ట వేయాలి. అంతేతప్ప ప్రధాని మోడీ తగుదునమ్మా అంటూ ట్రంప్‌ను ప్రశంసలతో ముంచెత్తితే కుదరదు.

## జీఎస్టీ సంస్కరణలు దీపావళి ముందే ఎందుకంటే..




కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జీఎస్టీ సంస్కరణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి ప్రశంసించారు. ఇది దేశంలోని ప్రతి పౌరుడికీ భారీ విజయమని ఆమె అభివర్ణించారు. ఒక కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. దీపావళి పండుగకు ముందు జీఎస్టీ సంస్కరణల అమలు ఎందుకన్నదానిపైనా ఆర్థిక మంత్రి వివరణ ఇచ్చారు. భారతదేశంలోని ప్రతి రాష్ట్రానికి వారి సొంత పండుగలు ఉంటాయన్న నిర్మలా సీతారామన్.. దీపావళి పండుగకు ముందు జీఎస్టీ సంస్కరణల అమలును ప్రారంభించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలకు ముందే నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ చెప్పారు. చెన్నై సిటిజన్స్ ఫోరం నిర్వహించిన 'ట్యాక్స్ రిఫార్మ్స్ ఫర్ రైజింగ్ భారత్' కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, దేశ ప్రజలు ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు అన్ని ఉత్పత్తులపైనా జీఎస్టీ ప్రయోజనకరమైన ప్రభావం ఉంటుందని ఆమె అన్నారు. జీఎస్టీ కింద గతంలో 12 శాతం పన్ను విధించిన 99 శాతం వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తగ్గించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా ఇప్పటివరకు ఉన్న శ్లాబులను రెండు శ్లాబులకే జీఎస్టీ కౌన్సిల్ కుదించింది. ఇకపై 5, 28 శాతం పన్ను శ్లాబులు మాత్రమే కొనసాగనున్నాయి. తాజా జీఎస్టీ సంస్కరణలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి.

## గేమ్‌లోని సీక్రెట్ ఫ్రెండ్స్.. చప్పుడుదే విజయం!

గేమ్‌లో గెలవాలంటే కేవలం టాలెంట్ సరిపోదు, తోడుగా సీక్రెట్ ఫ్రెండ్స్ కూడా ఉండాలి. అలా గెలుపు వెనుక ఉన్న సీక్రెట్ ఫ్రెండ్స్ వీళ్లే! గేమ్ ఆడుతున్నప్పుడు చివరి రౌండ్‌లో చేతి చెమటతో స్క్రీన్ జారిపోయి, అవుట్ అయితే వచ్చే బాధ, ఒక్క గేమింగ్ లవర్స్‌కి మాత్రమే తెలుసు. అలాంటి వారికి చాలా అవసరం ఈ రేజర్ గేమింగ్ వేలు కవచం. ఇది ప్రత్యేకంగా నేసిన వెండి తంతులతో తయారైంది. అందువలన టచ్ చాలా స్పష్టంగా, వేగంగా ఉంటుంది. చెమట పట్టినా వేళ్లు ఎప్పుడూ పొడిగా, చల్లగా ఉంటాయి. మందం కేవలం 0.8 మిల్లీమీటర్ మాత్రమే. బరువు తేలికగా ఉన్నా, శక్తి మాత్రం యుద్ధంలో గెలిపించేంత బలంగా ఉంటుంది. ఇది చిన్న వేలు అయినా, పెద్ద వేలు అయినా సులభంగా సరిపోతుంది. కడిగి మళ్లీ మళ్లీ ఉపయోగించుకోవచ్చు. పబ్‌జీ, ఫ్రీ ఫైర్, బీజీఎంఐ వంటి అన్ని హైస్పీడ్ మొబైల్ గేమ్స్‌కు ఇది అద్భుతంగా సరిపోతుంది. ధర కేవలం రూ.1200 మాత్రమే! గేమ్ ఆడితే మనసు రిలాక్స్ అవుతుంది కాని, ఎక్కువసేపు ఆడితే మాత్రం కంప్యూటర్ వేడెక్కుతుంది. ఫ్యాన్ శబ్దం చెవులను మోగిస్తుంది. ఆ టెన్షన్ దూరం చేయడానికి ఈ ఆర్జీబీ ఎల్ఈడీ కేస్ ఫ్యాన్ సిద్ధంగా ఉంది. 120 మిల్లీమీటర్ల సైజుతో, నిమిషానికి 1500 సార్లు తిరుగుతుంది.

## స్పైస్‌జెట్ ఉద్యోగులకు జీతాలు చెల్లింపుల్లో ఆలస్యం..!



ప్రముఖ చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో మరోసారి జాప్యం చేస్తోంది. రూ.55,000 వరకు వేతనం కలిగిన జూనియర్ ఉద్యోగులు ఆగస్టు నెలకు సంబంధించి జీతం టైమ్‌కు అందుకోగా.. సీనియర్ సిబ్బంది ఆలస్యంగా జీతాలు అందుకుంటున్నట్లు సమాచారం. కొందరికీ ఇప్పటికీ జీతాలు అందలేదని తెలిసింది. సీనియర్ సిబ్బంది ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ స్థాయి, అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వారికి కనీసం 10-15 రోజులు ఆలస్యంగా వేతనాలు అందుతున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై సంస్థ ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గత ఆర్థిక సంవత్సరం స్పైస్‌జెట్ వార్షిక నివేదిక ప్రకారం, సంస్థలో 4,894 మంది శాశ్వత సిబ్బందితో సహా మొత్తం 6,484 మంది ఉద్యోగులు ఉన్నారు. కాగా, గతంలో ఈ సంస్థ అనేకసార్లు తమ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో జాప్యం చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## 26 శాతం క్షీణించిన వాణిజ్య లోటు

దేశ ఎగుమతులు వరుసగా రెండో నెలా పుంజుకున్నాయి. ప్రభుత్వ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగస్టులో దేశ ఎగుమతులు 6.7 శాతం పెరిగి 35.1 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అంతకుముందు జూలై నెలలో ఇవి 37.24 బిలియన్ డాలర్లు(రూ. 3.28 లక్షల కోట్లు) గా ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దిగుమతులు 10.1 శాతం తగ్గి 61.6 బిలియన్ డాలర్ల(రూ. 5.43 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో ఆగస్టులో భారత వాణిజ్య లోటు 26.5 బిలియన్ డాలర్లు(రూ. 2.34 లక్షల కోట్లు)గా ఉందని, అంతకుముందు నెలలో ఇది 27.35 బిలియన్ డాలర్లు(రూ. 2.41 లక్షల కోట్లు)గా నమోదైంది. గతేడాది ఆగస్టులో నమోదైన వాణిజ్య లోటు 35.64 బిలియన్ డాలర్ల(రూ. 3.14 లక్షల కోట్ల)తో పోలిస్తే ఈసారి 25.7 శాతం క్షీణించింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న పాలసీ సవాళ్ల మధ్య భారత ఎగుమతులు మెరుగ్గా రాణించాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు.




# అధిక వడ్డీ ఇచ్చే టాప్ స్కీమ్స్ ఇవే..!




మీరు బ్యాంకులో పెట్టే డబ్బుల కంటే పోస్ట్ ఆఫీస్ స్కీమ్స్ లో ఇంకా అధిక వడ్డీ మీకు వస్తుంది. అవునండి.. నిజమే ప్రభుత్వ బ్యాంకుల దెగ్గర కంటే.. పోస్టు ఆఫీస్ లో మీకు అధిక వడ్డీ లభిస్తుంది. మరి ఆ పోస్టు ఆఫీస్ స్కీమ్స్ ఏంటో ఒకసారి చూసేద్దామా.. ఇందులో మొదటిది టైం డిపాజిట్ స్కీమ్. ఇది మీరు ఎన్ని సంవత్సరాలు ఇన్వెస్ట్మెంట్ చేస్తున్నారనే దాన్ని బట్టి 6.9% నుంచి 7.5% వరకు మీకు ఇందులో వడ్డీ వస్తుంది. ఇందులో ఎవరైనా ఇన్వెస్ట్మెంట్ చేయొచ్చు. మినిమం రూ.1000 రూపాయల ఇన్వెస్ట్మెంట్ చేసినా వడ్డీ సంవత్సరం సంవత్సరం పడుతుంది. ఐదు సంవత్సరాల వరకు ఇన్వెస్ట్మెంట్ చేసే వాళ్ళకి టాక్స్ బెనిఫిట్ సెక్షన్ 80C లో దొరుకుతుంది. పోస్ట్ ఆఫీస్ నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ లో మీరు డబ్బులు పెడితే ఐదు సంవత్సరాల కానీ మీ డబ్బులు లాక్ ఇన్ లో ఉంటుంది. మీరు తీయలేరు. కానీ వడ్డీ దీనికంటే కొంత ఎక్కువగా 7.7% వస్తుంది. ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ నెల నెల మీ బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు ఈ స్కీమ్ ద్వారా పడుతుంది. మినిమం రూ.1000 రూపాయల ఇన్వెస్ట్మెంట్ గా.. మాక్సిమం సింగిల్ గా అయితే 9 లక్షలు, జాయింట్ గా ఇద్దరు కలిసి అయితే 15 లక్షల వరకు పెట్టొచ్చు. ఆ డబ్బులకు సంబంధించిన వడ్డీ నెల నెల మీ బ్యాంక్ అకౌంట్ లో పడుతుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ ఇందులో వయసైన వాళ్ళు మినిమం 1000 రూపాయల నుంచి మాక్సిమం 30 లక్షల వరకు ఇన్వెస్ట్మెంట్ చేయొచ్చు. ఇందులో 8.2% వడ్డీ లభిస్తుంది. అది ప్రతి మూడు నెలలకి బ్యాంక్ అకౌంట్ లో వేస్తారు. రిటైర్ అయిన వాళ్ళకి రెగ్యులర్ ఇన్కమ్ కోసం బెస్ట్ స్కీమ్. ఇక సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాల లోపు మీకు ఆడపిల్లలు ఉంటే ఇది ఖచ్చితంగా వేయాల్సిన స్కీమ్ మినిమం రూ.250 నుంచి మాక్సిమం రూ.1,50,000 వరకు సంవత్సరానికి మనం ఇన్వెస్ట్మెంట్స్ చేస్తే దానిపైన మనకి 8.2% రిటర్న్ లెక్కన వడ్డీ క్యాలిక్యులేట్ అయి లక్షల్లో మీ అమ్మాయి పెద్దయ్యే నాటికి అది ఉపయోగపడుతుంది. ఈ స్కీమ్ ద్వారా వస్తున్న మొత్తం డబ్బులు టాక్స్ ఫ్రీ అండ్ అన్ని స్కీమ్స్ కి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భరోసా ఉంటుంది.

# కొత్త ఉద్యోగాలకు ఓకే కానీ.. టెకీల ఆలోచనలు



చాలా మటుకు టెక్నాలజీ నిపుణులు కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నప్పటికీ .. ఉద్యోగాల ఎంపిక విషయంలో మాత్రం ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రొఫెషనల్స్‌లో 94 శాతం మంది కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. – అంతర్జాతీయంగా అవకాశాలను పరిశీలించాలనే ఆలోచనే తాము ఉద్యోగాలు మారడానికి ప్రేరణగా ఉంటుందని 39 శాతం మంది టెకీలు తెలిపారు. మెరుగైన జీతం, వృద్ధి అవకాశాలు కారణమని 31 శాతం మంది చెప్పారు. – వెసులుబాటు విషయంలో టెక్ నిపుణులు ఏమాత్రం రాజీపడటం లేదుతమ లక్ష్యాలు, కెరియర్ పురోగతి, శారీరక .. మానసిక ఆరోగ్ లాంటి అంశాలకు సదరు ఉద్యోగం ఎంత వరకు దోహదపడుతుందనేది బేరీజు వేసుకుంటున్నారు. దేశీ టెకీలపై గ్లోబల్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ మైఖేల్ పేజ్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం అంతర్జాతీయంగా అత్యంత ఆత్మవిశ్వాసంతో, ఉద్యోగాల ఎంపికలో లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న టెక్ నిపుణుల్లో భారతీయ ప్రొఫెషనల్స్ కూడా ఉన్నారు. దీనికి సంబంధించిన సర్వేలో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సుమారు 5,000 మంది ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు. భారతీయ ప్రొఫెషనల్స్‌లో 94 శాతం మంది కొత్త అవకాశాలపై ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. – అంతర్జాతీయంగా అవకాశాలను పరిశీలించాలనే ఆలోచనే తాము ఉద్యోగాలు మారడానికి ప్రేరణగా ఉంటుందని 39 శాతం మంది టెకీలు తెలిపారు. మెరుగైన జీతం, వృద్ధి అవకాశాలు కారణమని 31 శాతం మంది చెప్పారు. – వెసులుబాటు విషయంలో టెక్ నిపుణులు ఏమాత్రం రాజీపడటం లేదు. 26 శాతం మంది సరళతరమైన పని విధానాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఒకవేళ మాటిమాటికీ ఆఫీసుకు రమ్మంటే ఉద్యోగాన్ని కూడా విడిచిపెట్టేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని 45 శాతం మంది తెలిపారు. –23 శాతం మంది తమ ప్రస్తుత వేతనాలపై అసంతృప్తిగా ఉన్నారు. 20 శాతం మంది చురుగ్గా శిక్షణ పొందుతున్నారు. అర్థవంతమైన పని, కెరియర్లో వృద్ధి అవకాశాలకు ప్రాధాన్యతనివ్వడానికి మొగ్గు చూపుతున్నారు. – టెక్ నిపుణులు, ఉద్యోగాలను ఎంచుకోవడంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటున్న నేపథ్యంలో కంపెనీలు కూడా కేవలం మెరుగైన వేతనాన్ని ఇవ్వజూపడానికే పరిమితం కాకుండా వెసులుబాటు, వృద్ధి అవకాశా ల్లాంటివి కూడా ఆఫర్ చేయాల్సి వస్తోంది. –హైబ్రిడ్ పని, ఏఐ సన్నద్ధతపై పెట్టుబడులు, నమ్మకం..పారదర్శకతకు పెద్దపీట వేసే సంస్కృతిని పెంపొందించే కంపెనీలు టాప్ ప్రతిభావంతులను ఆకర్షించడంతో పాటు పోటీ మార్కెట్లోను గట్టిగా నిలబడటానికి వీలుంటుంది.

# బంగారం కొనేవారికి గుడ్‌న్యూస్.. రికార్డుస్థాయి నుంచి తగ్గిన ధర..!




బంగారం ధరలు కొనుగోలుదారులకు స్వల్ప ఊరట ఇచ్చాయి. ఇటీవల వరుసగా ధరలు పైపైకి కదులుతూ సరికొత్త గరిష్ఠాలను తాకాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం రూ.500 తగ్గింది. 24 క్యారెట్ల పసిడి రూ.1,13,300కి చేరింది. దాంతో వరుస నాలుగు రోజుల ర్యాలీకి బ్రేక్ పడినట్లయ్యింది. అదే సమయంలో 24 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.500 తగ్గి తులం ధర రూ.1,13,800కి తగ్గింది. మరో వైపు వెండి రూ.300 పెరిగి కిలోకు రూ.1,32,300కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తుండడంతో వెండి ధర పెరుగుతూ వస్తుందని బులియన్ వ్యాపారులు పేర్కొన్నారు. బలహీనమైన యూఎస్ లేబర్ మార్కెట్ డేటా తర్వాత పెట్టుబడిదారులు ద్రవ్య పరపతి విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం క్యాలెండర్ సంవత్సరంలో వెండి ధరలు కిలోకు రూ.22,600 పెరిగింది. గత సంవత్సరం డిసెంబర్ 31న వెండి కిలోకు రూ.89,700 వద్ద కొనసాగింది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ బంగారం తక్కువగా ట్రేడ్ అయ్యిందని.. వ్యాపారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశానికి ముందు కొనుగోళ్లు తగ్గడంతో మధ్యస్తంగా బేరిష్ జోన్‌లో ట్రేడవుతుందన్నారు. ఫెడ్ రిజర్వ్ సమావేశం 16న మొదలై.. 17న ముగియనున్నది. అదే రోజున విధాన నిర్ణయం ప్రకటించనున్నది. చైర్మన్ జెరోమ్ పావెల్ విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫెడ్ అధికారుల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఫెడ్ రిజర్వ్ భేటీ ప్రాధాన్యం సంతరించుకున్నది. ప్రపంచ మార్కెట్లలో బంగారం ఔన్సుకు స్వల్పంగా 3,645.12 డాలర్లకు చేరుకుంది. వెండి ఔన్సుకు 42.20 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ఐ4సీ, అమెజాన్ ఇండియా ప్రత్యేక క్యాంపెయిన్



పెరుగుతున్న ఆన్‌లైన్ స్కామ్‌లు, మోసాల ముప్పు నుంచి వినియోగదారులను రక్షించడానికి హోం వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ), అమెజాన్ ఇండియా ప్రత్యేక క్యాంపెయిన్‌ను ప్రారంభించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా స్కామ్‌లకు సంబంధించి అట్టడుగు స్థాయి అవగాహన కల్పించడం, విద్య, సాంకేతికత ఆధారంగా అందరికీ తెలియజేయాలనే లక్ష్యంతో పనిచేయనున్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా, ఐ4సీ, అమెజాన్ సంయుక్తంగా రాబోయే నెలల్లో జాతీయ స్థాయిలోనే కాకుండా ప్రాంతీయ స్థాయిలోనూ వరుస కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో సంక్లిష్టమైన మోసపూరిత చర్యలను సులభంగా అర్థం చేసుకోగల చిట్కాలుగా చూపించే సోషల్ మీడియా కంటెంట్‌ను, అందరికీ చేరేలా అవసరమైన ఆన్‌లైన్ సలహాలతో కూడిన డిజిటల్ ప్రకటనలు రూపొందించనున్నారు. ఈ పండుగ సీజన్ సమయంలో చాలామంది షాపింగ్ చేస్తారు. వినియోగదారులను, ముఖ్యంగా మొదటిసారి ఇంటర్నెట్ వాడేవారు, సీనియర్ సిటిజన్‌లను మోసం చేసేందుకు స్కామర్‌లు ప్రయత్నిస్తారు. అమెజాన్‌తో భాగస్వామ్యం ద్వారా ఇలాంటి మోసాలను ఎలా గుర్తించాలో, వాటి బారిన పడకుండా ఎలా రక్షణ పొందాలో ఈ క్యాంపెయిన్ వినియోగదారులకు అవగాహన కల్పిస్తుందని ఐ4సీ డైరెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.

## జాబ్ హగ్గింగ్: ప్రమాదంలో ఉద్యోగుల భవిష్యత్!



సాధారణంగా ఉద్యోగం నచ్చకపోతే.. మరో ఉద్యోగంలో చేరుతారు. కానీ పరిస్థితులు మారిపోయాయి. కొంతమంది ఉద్యోగులకు తాము చేస్తున్న జాబ్ నచ్చకపోయినా.. కొత్త ఉద్యోగంలో చేరడానికి భయపడుతున్నారు. దీనిని 'జాబ్ హగ్గింగ్' అని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగ భద్రత లేకుండా పోవడం వంటి కారణాల వల్ల ఉద్యోగుల్లో ఒకింత భయం మొదలైంది. ఇటీవల కాలంలో అమెరికాలో ఉద్యోగావకాశాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఉన్న ఉద్యోగంలోనే సురక్షితంగా ఉంటే చాలనుకుంటున్నవారి సంఖ్య పెరుగుతోంది. అయితే కొత్త ఉద్యోగాల కోసం వెతికే సమయం కూడా పెరిగిపోయింది. కోవిడ్ తరువాత ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ ఎక్కువయ్యాయి. లక్షల మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. దీంతో జాబ్ హగ్గింగ్ మొదలైంది. జాబ్ హగ్గింగ్ అంటే.. ఉద్యోగులు కంపెనీ పట్ల విధేయతతో ఉన్నట్లు కాదు. అది వాళ్ల భయానికి సూచన అని నిపుణులు చెబుతున్నారు. చేస్తున్న పనిలో సంతృప్తి లేకపోయినా.. పరిస్థితులను చూసి భయపడి ఉద్యోగాన్ని వదిలి వెళ్లలేని పరిస్థితి వాళ్లదని పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి.. ఉద్యోగులు ఉద్యోగాల్లో కొనసాగడం యజమానికి మంచిదిగా అనిపించినా.. ఉద్యోగుల్లో మార్పు, కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆలోచన తగ్గిపోతుంది. ఇది సంస్థను మాత్రమే కాదు, ఉద్యోగుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుంది. భయంతో ఉన్నవారు ఎప్పుడూ ఉత్సాహంగా ఉండరు. ఇది పని వాతావరణాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి ఇలాంటి వారిని కంపెనీ గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

## ఆరు కోట్లుదాటిన ఐటీ ఫైలింగ్

అసెస్‌మెంట్ ఇయర్ 2025-26కిగాను ఇప్పటి వరకు ఆరు కోట్లకు పైగా ఐటీ రిటర్నులు దాఖలు చేసినట్టు ఆదాయ పన్ను మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఐటీ రిటర్నులు దాఖలు చేసినవారందరికి కృతజ్ఞతలు..వీరి వల్లనే కీలక మైలురాయి 6 కోట్లను అధిగమించినట్టు, అయినప్పటికీ ప్రస్తుతేడాదికి ఐటీ రిటర్నుల గడువు మరో రెండు రోజుల్లో ముగియనుండటంతో మరింత మంది పెరిగే అవకాశం ఉన్నదని ఎక్స్‌లో పేర్కొంది. చివరి గడువు ఈ నెల 15. ఐటీ రిటర్నులు దాఖలు చేసేవారికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు హెల్ప్‌డెస్క్ 24 గంటలు పనిచేస్తున్నదని, ముఖ్యంగా కాల్స్, లైవ్ చాట్స్, ఎక్స్ ద్వారా సమాధానాలు ఇస్తున్నట్టు పేర్కొంది. 2024-25లో రికార్డు స్థాయిలో 7.28 కోట్ల మంది ఐటీ రిటర్నులు దాఖలు చేశారు. 2023-24లో దాఖలు చేసిన 6.77 కోట్లతో పోలిస్తే 7.5 శాతం అధికం.

## నాలుగు నెలల గరిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం



టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఈ ఏడాది ఆగష్టులో నాలుగు నెలల గరిష్టానికి చేరుకుంది. సమీక్షించిన నెలలో టోకు ద్రవ్యోల్బణం -0.58 శాతం నుంచి 0.52 శాతానికి పెరిగింది. ఆహార పదార్థాలు, వంటనూనె, ముడి పెట్రోలియం-సహజ వాయువు, మెటల్ వంటి ఉత్పత్తుల ధరలు పెరగడమే ఇందుకు నేపథ్యం. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డేటా విడుదల చేసింది. గతేడాది ఆగష్టులో టోకు ద్రవ్యోల్బణం 1.25 శాతం వద్ద ఉంది. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం జూలైలో -2.15 శాతానికి తగ్గిన తర్వాత గత నెలలో 0.21 శాతానికి పెరిగింది. తయారీ ఉత్పత్తుల ధరలు గత నెలలో 2.05 శాతం తగ్గగా, ఆగష్టులో 2.55 శాతం పెరిగాయి. ఇంధనం, విద్యుత్ ధరలు జూలైలో -2.43 శాతం -3.17 శాతానికి మరింత క్షీణించాయి. గతవారం విడుదలైన ప్రభుత్వ డేటాలో ఆగష్టు నెలకు సంబంధించి రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతం పెరిగింది.

## ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా.. ఎప్పటి నుంచి అంటే..

ఉద్యోగులకు గుడ్ న్యూస్. ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బును ఉపసంహరించుకునే కొత్త సౌకర్యాన్ని త్వరలో ప్రవేశపెట్టబోతున్నారు. ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను సులభంగా నిర్వహించుకునేందుకు 3.0 పేరుతో కొత్త విధానాలను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. వాస్తవానికి సెప్టెంబర్ 2025లో ఈ కొత్త విధాలను ప్రవేశపెట్టాల్సి ఉంది. కానీ కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా వాటిని నిలిపివేశారు. తాజా సమాచారం ఏమిటంటే దీపావళికి ముందు ఏటీఎంల ద్వారా పీఎఫ్ డబ్బును ఉపసంహరించుకునే వెసులుబాటును ఖాతాదారులకు కల్పించనున్నట్లు సమాచారం. బ్యాంకుల మాదిరిగా సరళమైన లావాదేవీని సృష్టించే ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం ఈ చర్య తీసుకోనున్నట్లు పేర్కొంది. 2025 అక్టోబర్ 10, 11 తేదీల్లో ఈపీఎఫ్ఓ కార్యనిర్వాహక కమిటీ సమావేశం కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరగనుంది. దీపావళికి ముందు దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ చందాదారుల నోటిఫికేషన్‌కు సంబంధించి ఈ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది.


# ఆ అనుభవమే సర్దుకుపోయే గుణాన్ని ఇచ్చింది....



తన బాల్యంలో ఎదురైన సవాళ్లే తనను ఈ రోజు ఇంత దృఢంగా నిలబెట్టాయని ప్రముఖ సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ అన్నారు. సైనిక కుటుంబ నేపథ్యం కారణంగా చిన్నప్పుడు తరచూ ప్రాంతాలు మారాల్సి వచ్చిందని, ఆ అనుభవాలే తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయని ఆమె ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన తండ్రి ఆర్మీలో పనిచేయడం వల్ల బాల్యంలో దాదాపు 10 పాఠశాలలు మారినట్లు ఆమె గుర్తుచేసుకున్నారు. ఈ విషయం గురించి రకుల్ మాట్లాడుతూ, "చిన్నప్పుడు స్కూళ్లు మారడం వల్ల కొత్త ప్రదేశాలకు, కొత్త సంస్కృతులకు సులభంగా అలవాటుపడటం నేర్చుకున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సర్దుకుపోయే గుణం అలవడింది. ఈ అనుభవమే నన్ను ఈ రోజు ఇంత బలంగా మార్చింది" అని తెలిపారు. తరచూ కొత్త స్నేహితులను చేసుకోవడం వల్ల త్వరగా అందరితో కలిసిపోయే నైజం వచ్చిందని ఆమె పేర్కొన్నారు. సినిమా షూటింగ్‌ల కోసం కుటుంబానికి దూరంగా ఉన్నప్పుడు కూడా తనకు ఒంటరితనం అనిపించదని రకుల్ స్పష్టం చేశారు. "బాల్యం నుంచే ధైర్యంగా, స్వతంత్రంగా ఉండటం నేర్చుకున్నాను. అందుకే ఇప్పుడు ఒంటరిగా ఉన్నా, కుటుంబాన్ని మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఎక్కువగా ఉండదు. నా బాల్యమే నాకు గొప్ప పాఠాలు నేర్పింది"అని ఆమె వివరించారు.ప్రస్తుతం రకుల్ కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉన్నారు. ఈఏడాది 'మేరే హస్బెండ్ కీ బివీ' చిత్రంతో ప్రేక్షకుల ను పలకరించిన ఆమె, ఇప్పుడు అజయ్ దేవగణ్ సరసన 'దే దే ప్యార్ దే 2' సినిమాలో నటిస్తున్నారు.

# సినిమా..


## 'మహావతార్' స్ఫూర్తితో 'కురుక్షేత్రం'




భారతీయ సినీరంగంలో యానిమేటెడ్ సినిమాల విజృంభణ మొదలైంది. నరసింహస్వామి కథతో హొంబలే ఫిలింస్ నిర్మించిన మహావతార్ అసాధారణ విజయం సాధించిన నేపథ్యంలో, ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో ఇప్పుడు కురుక్షేత్రం వెబ్ సిరీస్ తెరకెక్కుతోంది. మహాభారతంలో అత్యంత కీలక ఘట్టంపై కురుక్షేత్ర పేరుతో యానిమేటెడ్ సిరీస్ ని నిర్మించి విడుదలకు సిద్ధం చేస్తోంది నెట్ ఫ్లిక్స్. భారతీయ పురాణేతిహాసాలపై ఇప్పుడు విదేశీ దిగ్గజ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ గట్టి పట్టు పట్టడానికి సిద్ధమవుతోంది. పురాణాల్లో కురుక్షేత్ర యుద్ధం అత్యంత భావోద్వేగాలకు సంబంధించిన కీలక ఘట్టం. అన్నదమ్ముల మధ్య యుద్ధ నేపథ్యంలో కథాంశం రక్తి కట్టించనుంది. ఈ గ్రేట్ వారియర్ ఎపిక్ డ్రామాలో నైతిక యుద్ధం కాన్సెప్ట్ ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే కీలక అంశం కావడంతో, ప్రజల్లో సర్వత్రా ఈ యానిమేషన్ సిరీస్ క్యూరియాసిటీ పెంచనుంది. తాజాగా నెట్ ఫ్లిక్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోని షేర్ చేస్తూ, ప్రాజెక్ట్ ని ప్రకటించింది. శంఖ్‌నాద్ కే సత్ ఆరంభ్ హొగా ధర్మ్ ఔర్ అధర్మ్ కా మహాయుధ్.. అక్టోబర్ 10న నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే విడుదలయ్యే కురుక్షేత్రాన్ని చూడండి అని వ్యాఖ్యాను జోడించారు. ఈ పౌరాణిక సిరీస్ గురించి నెట్‌ఫ్లిక్స్ ఇండియా సిరీస్ హెడ్ తాన్యా బామి మాట్లాడుతూ.. మహాభారతం ఎల్లప్పుడూ ఒక ఇతిహాసం కంటే ఎక్కువ. నావల్టీ ఉన్న కథలను తెరపై యానిమేలో చూపించడం ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇందులో పాత్రలు లోతైన అంశాలతో లేయర్డ్ గా ఆకట్టుకుంటాయి. నేటి తరానికి పురాణాలను పరిచయం చేయడానికి ఇది మంచి అవకాశం అని అన్నారు. ఈ యానిమేటెడ్ సిరీస్ ద్వారా 18 రోజుల కురుక్షేత్రాన్ని, యుద్ధంలో విభిన్న దృక్పథాల గురించి, నైతికత గురించి నేటితరం తెలుసుకునేందుకు ఇది అవకాశం కల్పిస్తుంది. ఈ ఇతిహాస కథను భారతీయ వినోద ప్రియులతో పాటు, ప్రపంచ ప్రేక్షకులకు దృశ్యపరంగా అద్భుతమైన కొత్త ఫార్మాట్‌లో అందుబాటులోకి తెస్తుంది.. అని తెలిపారు. దీనికి అలోక్ జైన్, అను సిక్కా, అజిత్ అంధారే నిర్మాతలు. ఈ సిరీస్‌ను ఉజాన్ గంగూలీ రచించి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ కవి, గేయ రచయిత గుల్జార్ పాటలను అందిస్తున్నారు. యుద్ధంలో 18 మంది కీలక యోధుల దృక్పథాన్ని కురుక్షేత్రఎలివేట్ చేస్తుంది. అన్న దమ్ముల మధ్య అంతర్గత సంఘర్షణలు, వ్యక్తిగత కక్షలు, యుద్ధం వల్ల సోదరుల మధ్య భారీ నష్టాల గురించి ప్రపంచానికి ఆవిష్కరిస్తుంది. ఈ సిరీస్ రెండు భాగాలుగా విడుదల కానుంది. ఒక్కొక్కటి తొమ్మిది ఎపిసోడ్‌లతో రక్తి కట్టించనుంది.

# పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ..





గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ఎందుకు తన పేరును మార్చుకుంది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ. 2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ. 20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ..

తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది. ఇలా అభిమానుల ఆదరణను చూసి తన పేరును మార్చుకోవడంతో అభిమానులు కూడా ఈమె నిర్ణయం పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అయితే శివాని ఇప్పుడు తన పేరును మార్చుకొని కాత్యాయని ఆకుల గా మారిపోయింది మొత్తానికైతే ఒక్క సినిమా విజయంతో ఆ సినిమాలోని పాత్రని ఇప్పుడు తన పేరుగా మార్చుకున్న ఈమెకు మునుముందు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చూడాలి.

# శ్రీలీల ధమాకా లుక్



టాలీవుడ్‌లో తన సొగసైన నటనతో పాటు స్టైలిష్ లుక్స్‌తో అభిమానులను అలరిస్తున్న శ్రీలీల, తాజాగా రెడ్ కలర్ చీరలో చేసిన ఫొటోషూట్‌తో మరోసారి హైలైట్ అయ్యింది. సింపుల్ అండ్ క్యూట్ స్టైల్‌లో కనిపించిన ఈ లుక్‌ను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, నిమిషాల్లోనే లక్షల లైక్స్ దక్కించుకుంది. "నిశ్శబ్దంలో రాసిన కథ" అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఆమె లుక్‌కి సరిపోయేలా ఉంది. ఎరుపు చీరలో శ్రీలీల కాన్ఫిడెన్స్, ఆమె అందాన్ని మరింత మెరుగు పరచింది. డిజైనర్ బ్లౌజ్, మినిమల్ మేకప్‌తో తీసుకున్న ఫొటోలు సొగసుతో పాటు గ్లామర్ టచ్‌ను చూపిస్తున్నాయి.

స్మైల్‌తో ఇచ్చిన పోజులు, ఆమె ఫోటోషూట్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ లుక్‌కి నెటిజన్లు మంచి రెస్పాన్స్ ఇస్తూ, "లేడీక్రష్ ఆఫది డే" అంటూ కామెంట్లు చేస్తున్నారు. శ్రీలీల కెరీర్ విషయానికి వస్తే, "పెళ్లిసం దడి" సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఆమె, మొదటి నుంచే మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంది. ఆ తర్వాత "ధమాకా"లో రవితేజ పక్కన నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. వరుసగా వచ్చిన "భగవంత్ కేశరి" వంటి సినిమాలు ఆమెను ప్రేక్షకులకు మరింత దగ్గర చేశాయి.

ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, శ్రీలీలకు ఉన్న యాక్టింగ్ టాలెంట్‌తో పాటు ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అభిమాను లను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె ఎంచుకునే డ్రెస్సులు,

ఫొటోషూ ట్‌లలో చూపించే స్టైల్, గ్లామర్ టచ్ హైలెట్. ఈ కారణంగానే ఆమె ప్రతి అప్‌డేట్ ట్రెండింగ్ అవుతుంది. మొత్తంగా చూస్తే, శ్రీలీల తన కెరీర్ ప్రారంభ దశలోనే స్టార్ ఇమేజ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలోనూ అదే క్రేజ్‌ను కొనసాగిస్తూ, ప్రతి కొత్త లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215